


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 01-02-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 139 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఆకాశంలో చంద్ర అద్భుతం



న్యూఢిల్లీ: భారతదేశంలో బుధవారం సాయంత్రం సంపూర్ణ చంద్రగ్రహణం ప్రారంభమైంది. భారతదేశంలో సాయంత్రం4.21 గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం ప్రారంభమైంది. ఆకాశంలో చంద్రుడి అద్భుత దృశ్యాన్ని ప్రజలు వీక్షించారు. సాయంత్రం 6.25 నిమిషాలకు సంపూర్ణ చంద్రగ్రహణం కనిపించిన అనంతరం రాత్రి 7.37 గంటల వరకు భారతదేశంలో చంద్రగ్రహణం దర్శనమిచ్చింది. తరువాత నుంచి చంద్రుడి పరిమాణం తగ్గుతూ వచ్చి భారత్‌లో సంపూర్ణ చంద్రగ్రహణం మాత్రం 5.25 గంటలకు ప్రారంభమైంది. తెలుగు రాష్ట్రాల్లో ముందుగా విశాఖపట్నంలో తొలుత చంద్రగ్రహణం దర్శనమిచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖలో చంద్రగ్రహణాన్ని వీక్షించడానికి పెద్ద యెత్తున గుమికూడారు. అరకులోయ పర్యటనకు వచ్చిన ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు దాన్ని వీక్షించారు. కోల్‌కతాలో సాయంత్రం 5.15 గంటలకే చంద్రగ్రహణం కనిపించింది. రోజూ కనిపించే కన్నా 30 శాతం పెద్దగా చంద్రుడు కనిపించాడు. సూపర్ బ్లూ బ్లడ్ మూన్ ఒకేసారి కనిపిస్తుండంతో ఈ అద్భుత దృశ్యాన్ని జారిపోకూడదని ప్రజలు భావించి తదేకంగా అత్యుత్సాహంతో ఎప్పుడూ చూడని గ్రహణ చంద్రబింబాన్ని కనులారా తిలకించి ఆహా! సంపూర్ణ చంద్రగ్రహణమంటే ఇలా ఉంటుందా అని సంభ్రమాశ్చర్యాలకు ఒకింత పులకించి పోయారు. చంద్రగ్రహణం కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఆలయాలను మూసివేశారు. గురువారం సంప్రోక్షణ తర్వాత దేవాలయాల తలుపులు తెరుస్తారు. కొన్ని రాశులవారు చూడవద్దని జ్యోతిష పండితులు చెప్పినా విద్యార్థులు ఆకాశంలో అద్భుతాన్ని చూడడానికే ప్రాధాన్యం ఇచ్చారు. బిర్లా ప్లానిటోరియం సెంటర్ టెలిస్కోపుల ద్వారా దృశ్యాన్ని చూడడానికి పెద్ద యెత్తున తరలి వచ్చి ఈ అద్భుత దృశ్యాన్ని తిలకించారు.శ్రీకాళహస్తి ఆలయం మాత్రమే తెరిచే ఉంది. పూజారులు రాహువు, కేతువు పూజలు నిర్వహించారు. హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, అధ్యాపకులు గ్రహణ సమయంలో ఏదైనా తింటే విషతుల్యమవుతుందనే వాదనను వారు ఖండించారు.

# స్మార్ట్ సైకిలెక్కిన సీఎం

- సైకిళ్ల సవారీకి ప్రత్యేక ట్రాక్
- ఒక్కో సైకిల్ విలువ రూ. లక్ష
- ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి: రాజధాని అమరావతిలోని సచివాలయంలో స్మార్ట్ సైకిళ్ల పరుగులు ప్రారంభమయ్యాయి. మాస్టర్ ప్లాన్ ప్రకారం సీఆర్‌డీఏ పరిధిలో సైకిల్ సవారీకి ప్రత్యేకంగా ట్రాక్‌ల ఏర్పాటు చేస్తుండగా... ప్రయోగాత్మకంగా తొలిసారి వీటిని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. జర్మనీ నుంచి ఇప్పటికే 30 అత్యాధునిక సైకిళ్లు దిగుమతి చేసుకున్నారు. లక్ష రూపాయల విలువ చేసే ఈ ఒక్కో సైకిల్ కు సంబంధించి సచివాలయం పరిధిలో మొత్తం మూడు స్మార్ట్ సైకిల్ స్టేషన్ల ఏర్పాటు చేసి... ప్రతి స్టేషన్‌లో 10 సైకిళ్లను అందుబాటులో ఉంచారు.

సైకిల్ సవారీని ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. సైకిల్ తయారీ కేంద్రాన్ని ఏపీలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. సచివాలయ ప్రాంగణానికి తరువాయి 2లో



### ఒకే దేశం, ఒకేసారి ఎన్నికలు

## ఇది మోదీ జిమ్మిక్

**కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం**

న్యూఢిల్లీ: లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఏకకాలంలో జరిపాలనే కేంద్ర ప్రభుత్వ ఆలోచన పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది మోదీ ప్రభుత్వం చేస్తున్న మరో జిమ్మిక్ అని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది.' పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ముఖ్యంగా 30 రాష్ట్రాలు తరువాయి 2లో

### మార్చి మొదటి వారంలో

## బడ్జెట్ సమావేశాలు

**రాష్ట్ర విభజన వల్ల అసెంబ్లీలో సిబ్బంది కొరత**


**అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు**



అమరావతి: మార్చి మొదటి వారంలో బడ్జెట్ సమావేశాలు జరుగుతాయని అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర విభజన వల్ల అసెంబ్లీలో సిబ్బంది కొరత ఉందన్నారు. 500 మంది సిబ్బందికిగానూ కేవలం 100 మంది మాత్రమే ఉన్నారన్నారు. కాగా... ఉద్యోగాల భర్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించానన్నారు. అలాగే అసెంబ్లీ భవనంపై మరో రెండు ఫ్లోర్లు నిర్మిస్తామన్నారు. కాగా... తానా, రూట్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగానకు ఫిబ్రవరి 4న 5కే రన్ జరగనుందని స్పీకర్ తెలిపారు.

## భారత నావికా దళంలోకి ఐఎన్ఎస్ కరంజ్

**స్కార్పీన్ క్లాస్ జలాంతర్గామి ప్రవేశం .. సంవత్సరంపాటు నిశిత పరీక్షలు**



ముంబై : దేశ రక్షణలో భారత నావికా దళం మరో భారీ ముందడుగు వేసింది. స్కార్పీన్ క్లాస్ జలాంతర్గామి ఐఎన్ఎస్ కరంజ్‌ను బుధవారం జల ప్రవేశం చేయించింది. భారత నావికాదళ అధిపతి అడ్మిరల్ సునీల్ లాంబా సతీమణి రీనా లాంబా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అడ్మిరల్ లాంబా మాట్లాడుతూ ఓ సంవత్సరం పాటు కరంజ్ సామర్థ్యాన్ని నిశితంగా పరీక్షించిన అనంతరం నావికా దళంలో సేవలకు ఉపయోగించుకుంటామన్నారు.

కరంజ్‌ను మజగావ్ డాక్ లిమిటెడ్ నిర్మించింది. ఫ్రెంచ్ నౌకా నిర్మాణ దిగ్గజం తరువాయి 2లో

## ఏపీకి సహకరిస్తాం

- ఫేస్‌బుక్, గూగుల్ హామీ
- ఏపీలో క్లౌడ్ హబ్‌గా మారుస్తాం
- పైలట్ ప్రాజెక్టుల అమలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ క్లౌడ్ హబ్‌గా మారేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి సహకారం, సలహాలు అందిస్తామని గూగుల్ డేటా, ఫేస్‌బుక్ సంస్థ ప్రతినిధులు ఐటీ శాఖ మంత్రి లోకేశ్‌కు హామీ ఇచ్చారు. తాము అభివృద్ధి చేస్తున్న టెక్నాలజీల అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్‌లో పైలట్ ప్రాజెక్టులు చేస్తామని ఫేస్‌బుక్ ప్రతినిధులు తెలిపారు. క్లౌడ్ సెంటర్ల ఏర్పాటు, గూగుల్ క్లౌడ్ మినీ క్లస్టర్ల ఏర్పాటు విషయంలో తమకు అనుభవం ఉందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. తరువాయి 2లో




## ఏసీబీ వలలో వాణిజ్య పన్నులశాఖాధికారి

**నిందితుడు లక్ష్మీప్రసాద్**

**ఏక కాలంలో 20 ప్రాంతాల్లో సోదాలు**

**అనీశా సహా సిఐయూ బృందాల విచారణ**

**ఏసీబీ డైరెక్టర్ జనరల్ ఆర్.పి.ఠాకూర్**



అమరావతి: వాణిజ్య పన్నులశాఖలో మరోసారి కలకలం రేగింది. రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖలో ఉన్నతాధికారిగా పనిచేస్తోన్న జి.లక్ష్మీప్రసాద్ ఆస్తులపై బుధవారం తెల్లవారుజాము నుంచి అవినీతి నిరోధకశాఖ అధికారులు ఏకకాలంలో సోదాలు తరువాయి 2లో

### అధికారంలోకి వస్తే

## జీఎస్‌టీని మార్చేస్తాం

- సరళతర పన్ను వ్యవస్థగా రూపొందిస్తాం
- కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ



షిల్లాంగ్ : కేంద్రంలో తాము అధికారంలోకి వస్తే జీఎస్‌టీ స్వరూపాన్ని మార్చివేస్తామని, దాన్ని సరళతర పన్ను వ్యవస్థగా రూపొందిస్తామని కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న మేఘాలయాలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. సంక్లిష్టతలతో కూడిన జీఎస్‌టీని తాము అధికారంలోకి వస్తే సరళీకరిస్తామని రాహుల్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గతంలోనూ తరువాయి 2లో

## రొయ్యల ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే ఊరుకోం

### పద్మనాభరాజుపేట, బయ్యవరం గ్రామస్థులు హెచ్చరిక

యలమంచిలి రూరల్ : మండలంలోని జంట పంచాయతీలైన పద్మనాభరాజుపేట, బయ్యవరం గ్రామాల అతి సమీపంలో సుమారు 16 ఎకరాల విస్తీర్ణంలో పెద్ద రొయ్యల కర్మాగారం నిర్మిస్తున్నారని తెలియడంతో ఇరు గ్రామాల నాయకులు సంబంధిత స్థలం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలకు సమీపంలో ప్రమాదకరమైన రొయ్యల కర్మాగారాన్ని నిర్మిస్తే సహించేది లేదన్నారు. ఒక వేళ కాదని నిర్మిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి నిర్మాణాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. కాగా ఫ్యాక్టరీ నిర్మాణానికి ఉన్నతాధికారులు అనుమతులు ఇచ్చినట్లు తెలియడంతో స్థానికులు నుంచి సంతకాలు సేకరించి జిల్లా కలెక్టర్, ఆర్‌డిఒ అనకాపల్లి, విశాఖపట్నం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డిఇఇలకు ఫిర్యాదు చేశామని మాజీ ఎంపిటిసి సభ్యుడు పూటకూటి సత్తిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యవరం మాజీ సర్పంచ్ మొగ్గా గోవిందరావు, మాజీ ఎంపిటిసి సభ్యులు పూటకూటి సత్తిబాబు, పిఎన్ఆర్‌పేట సీనియర్ నేత ఎడ్ల నారాయణరావు, మాజీ ఉపవూటకూటి శేఖర్, పిఎన్ఆర్‌పేట గ్రామ టీడీపీ అధ్యక్షులు ఎడ్ల వాసు, వైసిపి వార్డు మెంబరు పూటకూటి బాబు, సీనియర్ టీడీపీ నేత పూటకూటి రమేష్, మొగలిపల్లి పండు ఉన్నారు.


## రోలుగుంటలో 7, 8 తేదీల్లో జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్

రోలుగుంట : మండల కేంద్రంలో వచ్చే నెల 7, 8 తేదీల్లో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. గౌరీపరమేశ్వరుల మహోత్సవాల సందర్భంగా బాలురు, బాలికలకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. 7వ తేదీన బాలికలకు, 8న బాలురకు పోటీలను జరుగుతాయన్నారు. ప్రవేశ రుసుం రూ.200 చెల్లించాలని, 6వ తేదీ సాయంత్రలోగా పేర్లు నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు.

పూర్తి సమాచారం కోసం 9618662054, 8074169316, 9154534645 నంబర్లను సంప్రదించాలని కోరారు.

### చంద్రగ్రహణం సందర్భంగా

## ఆలయాలు మూసివేత



భీమునిపట్నం : చంద్రగ్రహణం సందర్భంగా భీమిలి, తగరపు వలస లలో ఉన్న ఆలయాలు మూసివేశారు. భీమిలి లో ఉన్న శివాలయం, గ్రామదేవత నూకాలమ్మ దేవాలయం , కృష్ణాలయం సైతం అదే విధంగా తగరపువలస జంక్షన్ లో ఉన్న రామాలయం, సాయిబాబా,శివాలయం సైతం మూసివేశారు. గ్రహణం విడిచిన తరువాత రేపు ఆలయాలను శుద్ధిచేసి తెరవనున్నట్లు పూజారులు తెలిపారు.

### నిరుద్యోగలకు

## అవగాహన సదస్సులు

నర్సీపట్నం : ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీ వరకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎస్-ఎస్‌ఆర్ సంస్థ ఏజెన్సీ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతులకు నర్సింగ్, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించుటకు ఈ అవగాహన సదస్సులన్నారు. ఆసక్తి గల యువకులు 9573774757, 837423268 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## ఐషర్ వేన్ ఢీ ఇద్దరికి గాయాలు



రావులపాలెం : జాతీయ రహదారిపై స్థానిక గవర్నమెంటు జూనియర్ కళాశాల ఎదురుగా ఐసర్‌వేన్ ఢీకొని ఇద్దరు వ్యక్తులకు గాయాలైనట్లు ఏఎస్సై ఆర్‌వి రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం కాలేజి ఎదురుగా ఇద్దరు వ్యక్తులు హెూండా ఏక్టీవాపై డివైడర్‌ను దాటుతుండగా రావులపాలెం నుండి రాజమండ్రి వైపు అతి వేగంగా వెళుతున్న ఎపి05టిఎ8111 నెంబరు గల ఐషర్ వేన్ ఢీకొట్టిందని, వాహనంపై ప్రయాణిస్తున్న ఆత్రేయపురం మండలం, అంకంపాలెం శివారు పాటి చురువుకు చెందిన చిట్టూరి చంద్రరావు, అంకంపాలెంకు చెందిన రామచంద్రరావులకు తీవ్రగాయాలు కాగా రామచంద్రరావు పరిస్థితి విషమంగా ఉందని, వీరిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్సులో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు దీనిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

## కుష్టువ్యాధి నిర్మూలనకు అందరూ కృషి చేయాలి

రావులపాలెం : మహాత్మాగాంధి వర్ధంతి పురస్కరించుకొని మండల పరిధి గోపాలపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద జాతీయ లెప్రసీ నిర్మూలనా కార్యక్రమం అమలులో భాగంగా వైద్యాధికారి డా॥ ఎమ్. శివాజి ఆధ్వర్యంలో కుష్టువ్యాధిపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా కుష్టు వ్యాధినిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో ప్రతిజ్ఞచేయించారు.

## రోగుల్ని జలగల్లా పీల్చుకు తింటున్న కార్పోరేట్ హాస్పటల్స్

**-పేరుకు కార్పోరేట్ ఆసుపత్రి,,,రోగుల భద్రతకు కక్కుర్తి**

**-ఫైర్ సేఫ్టీ, సెట్ బ్యాక్ నిబంధనలు భేఖాతార్**

**-కార్మిక చట్టాలు వర్తించవా?అడుగడుగునా నిర్లక్ష్యం, బరితెగింపు వ్యవహారం**

**-షార్ట్ సర్క్యూట్ జరిగితే ప్రాణాలు హరే**

పెదపూడి:కార్పొరేట్ హాస్పటల్స్ లో సామాన్యులకు వైద్యం అందని ద్రాక్షగా మారింది రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి పేరుకి కార్పొరేట్ ఆసుపత్రే చాలా చోట్ల గవర్నమెంట్ ఆసుపత్రుల కంటే అద్వనంగా పారిశుధ్య పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ కార్పోరేట్ హాస్పటల్స్ చూస్తే ఎవరైనా బిత్తెర పోవాల్సిందే అగ్నిమాపక క్లియరెన్స్ లేకుండా సాధారణ భావనాలకే అనుమతులు ఇవ్వని ఈ శాఖ వారు జిల్లాలోని కార్పోరేట్ ఆసుపత్రులకు ఎలా అనుమతులిచ్చారు?కార్పోరేట్ హాస్పటల్స్ తీరు చూస్తుంటే మేడి పండు చందంగా మారాయి పైన పటారం లోన క్రింద ఉంది మెరుగైన వైద్య సేవలు దేవుడెరుగు కనీస సౌకర్యాలు లేకుండా ఉన్నాయి ఎవరైనా ప్రశ్నిస్తే నిర్లక్ష్య దొరణీలో సమాధానం ఇస్తున్నాయి కార్పోరేట్ హాస్పటల్స్ కి చట్టాలు చుట్టాలుగా వ్యవహరిస్తున్నాయి అనడానికి తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ హాస్పటల్స్ అనడంలో అతిశయోక్తి లేదు మొన్నటికి మొన్న రాజమండ్రిలో ఒక కార్పోరేట్ ఆసుపత్రి చేసిన వ్యవహారాలు వెలుగులోకి రావడం మచ్చుతునక లాంటిది ఒకటా రెండా వేల సంఖ్యలో వెలసిన తూర్పుగోదావరి జిల్లాలోని ప్రతీ కార్పోరేట్ హాస్పటల్స్ కూడా సరైన ఫైర్ సేఫ్టీకి సంబంధించిన నియమాలను త్రుంగలో త్రోకేస్తున్నారు హాస్పటల్స్ యాజమాన్యం, ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే ఫైర్ ఇంజన్ తిరగడానికి కూడా స్థలం లేని కార్పోరేట్ హాస్పటల్స్ కోకొల్లలుగా ఉన్నాయి సెల్లార్ లోనే నిల్వ చేసిన ఆక్సిజన్ సిలెండర్లను చూస్తే అగ్నిప్రమాదలకు నిలయంగా మారుతున్నాయని విమర్శలు వచ్చిపడు తున్నాయి షార్ట్ సర్క్యూట్ జరిగితే ప్రాణాలు గాలిలోనే అగ్ని ప్రమాదాలు జరిగితే ఈ పాపానికి బదులు ఏవరు?సిబ్బందికి చాలి చాలని జీతాలు సిబ్బందికి సెలవలు కుడా ఇవ్వని కార్పోరేట్ హాస్పటల్స్ ఉన్నాయి కార్మికచట్టలు ఈ హాస్పటల్స్ కి వర్తించవా? లేక కార్మిక చట్టాల నాయకులు లంచాల మత్తులో మునుగుతున్నారా? కార్పోరేట్ హాస్పటల్స్ భారీ ప్రచారం చూసి వచ్చిన ప్రజలు ఇక్కడ పరిస్థితులు చూసి అవ్వాక్కవుతున్నారు ప్రాణాలు కాపాడవలిసిన హాస్పటల్స్ ప్రమాదపు అంచున ఉన్నాయి బయోమెడికల్ వేస్టేజిను రసాయనాల నిల్వలను సెల్లార్లలో నిల్వచేస్తూ వ్యాపారకార్య కలపాలు బయోమెడికల్ వేస్టేజిను సరైన పద్ధతిలో ప్రాసెస్సింగ్ చేయవలిసిన అవసరం ఉన్నా కార్పోరేట్ హాస్పటల్స్ యాజమాన్యం అవేమి పట్టించుకున్న దాఖలు లేవు బయోమెడి కల్ వేస్టీజిన్‌ను బహిరంగంగా వదిలివేయడం వలన కొత్త రోగాలు ప్రబలయ్యే అవకాశం ఉందని నిపుణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రోగులను మందుల రూపంలో రోగులకు చుక్కలు చూపిస్తున్నారు.

జనరిక్ షాపులున్నా మా షాపుల్లోనే మందులు తీసుకోవాలని బిల్లుల రూపంలో రోగులను నిలువదోపిడి చేస్తున్నారు ప్రభుత్వం ఇవ్వన్నీ చూస్తూ కూర్చోవలిసిందేనా? ఎందుకు కార్పోరేట్ హాస్పటల్స్ పై అంత మమకారం? కార్పోరేట్ హాస్పటల్స్ ఇచ్చే మమోళ్లకు తలవొగ్గి ఆరోగ్యశాఖ,ఇతర శాఖలు కన్నెత్తి చూడటానికి కుడా సహసించడం లేదు కొంతమంది అధికారులు డబ్బులు కోసం కక్కుర్తి పడితే ఇక్కడ లక్షల ప్రాణాలు గాలిలో కలిసే ప్రమాదం ఉందని వ్యక్తమవుతోంది.

ఇప్పటికైనా ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఆరోగ్యశాఖ,అగ్నిమాపక శాఖ,కార్మికశాఖ,జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించాలని ప్రజలు కోరుతున్నారు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక: జీవీయంసీ 45వ వార్డు ఏకేసీ కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. బుధవారం వార్డు తెదేపా అధ్యక్షుడు పిళ్ళా అచ్చారావు ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం తెదేపా తోనే సాధ్యమని అన్నారు. సుమారు రూ.20లక్షల ప్రభుత్వం నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నిర్మాణం పనులను త్వరితిగతిన పూర్తి చేసి అందుబాటులోనికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పి.గణబాబు చొరవతో వార్డులో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జన్మభూమి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

ఆలమూరు :- జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించడం ద్వారా రాష్ట్ర స్థాయిలో మూడవస్థానం, జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించిన ఎంపిడిఓ నాతి బుజ్జి, అలాగే జిల్లా స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన సంధిపూడి పంచాయితీ కార్యదర్శి పి.సత్తిబాబు, మండల పరిషత్ కార్యాలయపు టైపిస్ట్ జి.శామ్యూల్‌రాజ్‌లను మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. మండల ప్రజాపరిషత్ కార్యాలయపు సమావేశపు హాలులో ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉత్తమ అవార్డు గ్రహీతలు బుజ్జి, సత్తిబాబు, రాజులతో పాటు ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, సీనియర్ పంచాయితీ కార్యదర్శి ఎమ్.శివకుమార్‌లను కార్యదర్శులు, సంఘ ప్రతినిధులు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికార్లు, కార్యదర్శులు, సిబ్బంది పాత్రికేయుల అందరి సహకారంతో ఈ అవార్డులు లభించినట్లు వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గుత్తుల శ్రీనివాసు, కార్యదర్శుల సంఘ ప్రతినిధులు ఆర్.ఎన్.వి.వి. సత్యనారాయణ, కె.వి.ఎస్. మోహనకృష్ణ, బి.వి. ప్రసాద్‌బాబు, యు.రేణుక, పి.రాజు, ఎ.బి.ఎల్.నరసింహం, ఎస్.వీర్రాజు, ఎ.సుబ్రహ్మణ్యంలతో పాటు హౌసింగ్ ఏఈ ఎస్.జేజిబాబు, ఏపిఓ ఎ.వి.రామారావు, మండల పరిషత్ కార్యాలయపు సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చోరీ నిందితునికి జైలు శిక్ష

రావులపాలెం : 2015లో స్థానిక కోనసీమ ముఖద్వారం జై వీరహనుమాన్ కిరాణా షాపులో దొంగతనంపై షాపు యజమాని సత్తి రామగోపాలరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి ఎస్సై బి అప్పారావు కేసు నమోదు చేయగా సోమవారం పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాబూ జగజ్జీవనరావు వాదోపవాదాల మేరకు కొత్తపేట జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వి.వెంకటేశ్వరరావు చోరీ సంఘటనపై నేరం ఋజువు కావడంతో నిందితునికి 2 నెలల 15 రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జనవరి 8, 2015 న షాపు తాళాలు వేసుకొని వెళ్ళి మరుసటిరోజు ఉదయం షాపు తెరిచి చూసేటప్పటికి వెనుక తలుపు లు పగలుగొట్టి ఉండడం గుర్తించిన యజమాని 90 వేలు నగదు పోయిందని గుర్తించి పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేసారని, విచారణలో భాగంగా రాజానగరానికి చెందిన వేములపల్లి చిన్న దొంగతనానికి పాల్పడినట్లు తేలిందని, అతని వద్దనుండి 25 వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## స్మార్ట్ సైకిలెక్కిన సీఎం

వెలుపల, పార్కింగ్ ప్రదేశం వద్ద ఒకటి, ప్రాంగణంలోకి అడుగుపెట్టిన వెంటనే మరొకటి, రెండో బ్లాక్‌కి ఎదురుగా ఇంకొకటి.. మొత్తం మూడు బైక్‌స్టేషన్లు నిర్మించారు. 30 సైకిళ్లను ఈ మూడింటిలోను ఉంచుతారు. వీటిలో ఎక్కడైనా సైకిల్ తీసుకోవచ్చు, ఎక్కడైనా అప్పగించవచ్చు. ఉచితంగానే వినియోగించుకోవచ్చు. సైకిల్ కావలసినవారు పేరు నమోదు చేసుకుంటే ప్రత్యేకమైన 'యాక్సెస్ కార్డు' ఇస్తారు. యాక్సెస్ కార్డుని సైకిల్‌కుండే కంప్యూటర్‌కి చూపిస్తే తాళం తెరుచుకుంటుంది. సైకిల్ పార్కింగ్ ప్రదేశంలో ఏసీలు, సోలార్ ప్యానల్, కుర్చీలు ఏర్పాటు చేయాలని సీఎం దిశానిర్ధేశం చేశారు. దగ్గర్లో ఉద్యానవనం ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. తన కార్యాలయం వరకూ సీఎం సైకిల్ తొక్కుకుంటూ వెళ్లి సచివాలయ ఉద్యోగుల్లో స్ఫూర్తి నింపారు.

## ఏసీబీ వలలో వాణిజ్య పన్నులశాఖాధికారి

నిర్వహిస్తున్నారు. ఉదయం ఆరు గంటల నుంచి 20 ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు తనిఖీలు జరుపుతున్నాయి. రాష్ట్ర మంత్రివర్గంలో ఓ మంత్రి వద్ద కొన్నాళ్ల క్రితం వరకు కీలక విధులు నిర్వహించిన లక్ష్మీప్రసాద్ ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారనే అభియోగంపై అవినీతి నిరోధక శాఖ సోదాలు జరుపుతోంది. లక్ష్మీప్రసాద్ నివాసం ఉంటోన్న విజయవాడ సహా గుంటూరు, శ్రీకాకుళం, విశాఖపట్నం, హైదరాబాద్‌లోనూ ప్రత్యేక బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్ ఆర్.పి.ఠాకూర్ పర్యవేక్షణలో అనిశా దర్యాప్తు బృందాలతో పాటు సీఐయూ విభాగానికి చెందిన బృందాలు సోదాల్లో పాల్గొన్నాయి.

ఈనెల 12వ తేదీన రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ కార్యాలయంలోనే అడిషనల్ కమిషనర్ ఉప్పు ఏడుకొండలుతో పాటు అతడికి సహకరించిన సూపరింటెండెంట్, లంచం అందజేస్తున్న ఓ ప్రైవేటు కంపెనీకి చెందిన ఇద్దరు వ్యక్తులను అవినీతి నిరోధక శాఖ వలపన్ని పట్టుకుంది. వారి నుంచి రూ.23.20లక్షల నగదును స్వాధీనం చేసుకుంది. అంత మొత్తం లంచంగా తీసుకుంటూ పట్టుబడడం రాష్ట్ర చరిత్రలోనే ప్రథమం. మళ్లీ 20 రోజుల వ్యవధిలోపే వాణిజ్య పన్నులశాఖలోని మరో ఉన్నతాధికారి లక్ష్మీప్రసాద్‌పై ఇప్పుడు ఆదాయానికి మించి ఆస్తుల కేసులో సోదాలు నిర్వహిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే కీలక విభాగాల్లో ఒకటైన వాణిజ్య పన్నుల శాఖలో సిబ్బంది అక్రమార్జనకు అవకాశాలు అంతే ఎక్కువగా ఉంటున్నాయనే విమర్శలకు తాజా సోదాలు బలం చేకూరుస్తున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## ఒకే దేశం, ఒకేసారి ఎన్నికలు.. ఇది మోదీ జిమ్మిక్

ఉన్నాయి. ప్రస్తుత రాజ్యాంగం ప్రకారం ఏకకాలంలో ఎన్నికలనేవి లేవు. ఒకే దేశం, ఒకే పన్ను అనేది ఓ జిమ్మిక్కు. ఇప్పుడు ఒకే దేశం, ఒకేసారి ఎన్నికలంటూ మరో జిమ్మిక్ చేస్తున్నారు' అని కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం అన్నారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించేందుకు మార్గం సుగమం చేయాలంటూ ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్ని పార్టీలను కోరిన నేపథ్యంలో చిదంబరం ఈ వ్యాఖ్యలు చేశారు.

ఏకకాలంలో ఎన్నికలంటే కొన్ని ఎన్నికలకు ముందుకు తేవడం, మరికొన్నింటిని వాయిదా వేయడం అవుతుందని, ఇది పూర్తిగా కృతకమైనదని చిదంబరం అన్నారు. విపక్షంలోని చాలా పార్టీలు సింగిల్ స్టేట్ పార్టీలనీ, వాటి అజెండా కూడా పరిమితంగా ఉంటుందని, అందువల్ల విపక్ష పార్టీలన్నీ ఏకతాటిపైకి తేవడం కష్టమవుతుందని చెప్పారు. 'ఒక ప్రభుత్వం రేపు పతనమైతే ఏం జరుగుతుంది? నాలుగేళ్ల పాటు రాష్ట్రపతి పాలనలోనే ఉంచేస్తారా? అలా జరక్కూడదు' అని ఆయన అన్నారు. మోదీ ప్రభుత్వం చెబుతున్నట్టు వచ్చే మార్చిలోగా 75 లక్షల ఉద్యోగాల భర్తీ పూర్తిగా అసాధ్యమని చిదంబరం అన్నారు.

## భారత నావికా దళంలోకి ఐఎన్ఎస్ కరంజ్

నేవల్ గ్రూప్ (గతంలో డీసీఎన్ఎస్) సహకారంతో 6 జలాంతర్గాములను ఇక్కడ తయారు చేస్తున్నారు. ప్రాజెక్ట్ 75లో భాగంగా వీటిని నిర్మిస్తున్నారు. ఈ ఆరు జలాంతర్గాముల్లో ఒకటైన ఐఎన్ఎస్ కల్వరిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత నెల 14న జల ప్రవేశం చేయించారు. రెండోదైన ఐఎన్ఎస్ ఖాందారిని ప్రస్తుతం సముద్రంలో పరీక్షిస్తున్నారు. బుధవారం జలప్రవేశం చేసిన ఐఎన్ఎస్ కరంజ్ స్కార్పీన్ క్లాస్ జలాంతర్గాముల్లో మూడోది.

## ఏపీకి సహకరిస్తాం

వైద్యారోగ్యం, వ్యవసాయం, అనలిటిక్స్ మెషీన్ లెర్నింగ్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసారు.

అమెరికా పర్యటనలో భాగంగా శాన్‌ఫ్రాన్సిస్కోలో గూగుల్, ఫేస్‌బుక్ సంస్థల ప్రతినిధులతో మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఫేస్‌బుక్ 10 ఎకరాల ప్రధాన కార్యాలయంపై నిర్మించిన అతిపెద్ద రూఫ్ గార్డెన్‌ను ఆ సంస్థ ప్రతినిధులు లోకేశ్‌కు చూపించారు. అక్కడ జరుగుతున్న పరిశోధన మరియు అభివృద్ధి, అధునాతన ఉత్పత్తులు, టెక్నాలజీల గురించి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫేస్‌బుక్‌ను మరింతగా విస్తరించేందుకు ఫైబర్ గ్రిడ్ ఉపయోగపడుతుందని..., నూతన టెక్నాలజీలు అన్నింటిపై ఆంధ్రప్రదేశ్‌లో పైలట్ ప్రాజెక్ట్ చేయాలని లోకేశ్ కోరారు. ఫైబర్ నెట్ ద్వారా గ్రామాల్లోని ఇళ్లల్లో తయారు చేసే ఉత్పత్తులను ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లేందుకు ఫేస్‌బుక్ సహకారం అందించాలన్నారు.

గూగుల్ డేటా సెంటర్ బృందంలో డిస్టింగిషీడ్ ఇంజినీర్ పార్థసారథి, రామ్, యాస్పీతో లోకేశ్ సమావేశమయ్యారు. విభజన సమయానికి రాష్ట్రంలో ఇంటర్నెట్ సేవలు పెద్దగా విస్తరించలేదన్న లోకేశ్.. డేటా వినియోగం పెరిగితే స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) పెరిగే అవకాశం ఉందని భావించే ఫైబర్ గ్రిడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రియల్ టైం గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందిస్తున్నామని... సెన్సార్లు, డ్రోన్లు, ఐఓటి పరికరాలను వినియోగిస్తున్న తీరును వారికి వివరించారు. పత్తి పంట వేస్తే నష్టం వస్తుందని గుర్తించి పత్తి పంట వేయకుండా అపగలిగామని... రైతులకు నష్టం రాకుండా ముందుగానే జాగ్రత్త పడేందుకు సాంకేతికతను విస్తృతంగా ఎలా వినియోగిస్తున్నదీ వారికి వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌ను క్లౌడ్ హబ్‌గా మార్చేందుకు రూపొందించిన విధానాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. రియల్ టైం గవర్నెన్స్ లో అనలిటిక్స్ సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని, త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక బృందాన్ని పంపించి వివిధ రంగాల్లో భాగస్వామ్యంపై అధ్యయనం చేస్తామని గూగుల్ డేటా సభ్యులు లోకేశ్‌కు హామీ ఇచ్చారు.

## అధికారంలోకి వస్తే జీఎస్టీని మార్చేస్తాం

రాహుల్ పలుమార్లు జీఎస్టీపై కేంద్రాన్ని నిలదీశారు. నూతన పన్ను వ్యవస్థను గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌తో పోల్చారు. సామాన్యులు, చిన్న వ్యాపారులకు జీఎస్టీ గుదిబండగా అభివర్ణించారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న మేఘాలయాలో పార్టీ తరపున ఎన్నికల బరిలో దిగేందుకు మహిళలకు అవకాశం కల్పిస్తామని రాహుల్ పేర్కొన్నారు. ఎక్కువ మందికి ఎన్నికల్లో పోటీకి అవకాశం ఇచ్చేందుకు పెద్దసంఖ్యలో మహిళలు పార్టీలో చేరాలని ఆయన ఆహ్వానించారు.

## రబీలో సాగునీటి సమస్య లేకుండా చూడాలి

### - జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా

కాకినాడ:జిల్లాలో నీరు చెట్టు క్రింద రూ,196 కోట్ల వ్యయంతో 1839 పనులు ఈ సంవత్సరం చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా తెలిపారు బుధవారం నాడు జిల్లాలో జలవనరుల శాఖ మరియు వ్యవసాయశాఖ అధికారులు కలెక్టరేటే లో నిర్వహించిన సమీక్ష సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ ఈ పనుల తనికీ కోసం ప్రత్యేక టీములను ఎర్పాటుచేశామని తెలిపారు జిల్లాలో రబీ సాగు 1,57,768,హెక్టార్లలో నాట్లు వేయడం జరిగిందని వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం సెంట్రల్ లో డెల్టాలోని 10 మండలాలలోని 558 హెక్టార్లలో వరి పంటనీటి ఎద్దడి ఎదుర్కుంటున్నదని తెలిపారు జిల్లాలోని జలవనరుల శాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేసి సాగు నీటి సమస్య రాకుండా చూడాలని కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్-2,రాధాకృష్ణ మూర్తి,అసిస్టెంట్ కలక్టర్ ఆనంద్ జలవనరుల, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు

## నేడు సత్యసాయి మందిరంలో "సత్సంగం"

రావులపాలెం : మహానుబావులు, తెలుగుతల్లి ముద్దుబిడ్డ, తెలుగుభాషా నరనరాల్లో జీర్ణించుకున్న తెలుగుఅభిమాని, తెలుగుభాషనే ఉచ్వాసనిశ్వాసములుగా జీవిస్తున్న గొప్పవ్యక్తి, తెలుగునేలపై తెలుగుభాష తప్ప అన్యభాష మాట్లాడని మారిషస్ దేశవాసి శ్రీశ్రీశ్రీ పూజ్య నరసింగ అప్పడు నేడు ఉదయం స్థానిక సత్యసాయి మందిరంలో ప్రసంగించెదరని సత్యసాయి సేవా సంస్థల కన్వీనర్ మన్యం పర్వత వర్ధనరావు తెలిపారు. ఈ సత్సంగమును తెలుగు మాట్లాడే ప్రతిఒక్కరూ పాల్గొని మహానుభావుని మంచి మాటలు విని, దర్శించుకొని పరమానంద భరితులు కావాలని ఆయన కోరారు.

# విశాఖ ఆంధ్రా మెడికల్ కాలేజీ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్




విశాఖపట్నం: విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కాలేజీ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ప్రవీణ్‌కుమార్ మరియు కాలేజి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కోరారు. బుధవారం కలెక్టర్ ఛాంబరులో ఆంధ్రా మెడికల్ కాలేజ్ అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఆంధ్రామెడికల్ కళాశాలకు అవసరమైన కంప్యూటర్లు, ఏసిలు మొదలైన వాటిని నిబంధనలననుసరించి ఏర్పాటు గావించాలన్నారు.

సింహాచలం వద్ద ఉన్న ఆర్‌హెచ్‌సి క్రొత్త డార్మిటరీ భవనమునకు 1,60,000/-లను అవసరమైన సామగ్రి కొనుగోలుకు అనుమతించారు. కాలేజి ఇ-లైబ్రరీని అభివృద్ధికి గాను ముందుకు వచ్చిన 'మెడిసిన్ ఎడ్యుటెక్' సంస్థకు అనుమతించడం జరిగింది. కాని సదరు సంస్థ ఎటువంటి కండిషన్లు లేకుండగా పనులను నిర్వహించవలసి వుంటుందన్నారు. అనాటమీ శాఖకు అవసరమైన ఒక ల్యాబ్ టెక్నీషియను, ల్యాబ్ అసిస్టెంటు, జెనెటిసిస్ట్‌లను అవుట్ సోర్సింగ్ ద్వారా నియామకానికి గాను ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సిసిటివి సర్విలెన్స్ సిస్టమ్ ఏర్పాటుకు మరియు పాథాలజీ ల్యాబ్ అభివృద్ధి పనులకు అనుమతించారు. అదేవిధంగా పలు ఇతర అభివృద్ధి పనులకు అనుమతిస్తూ నిబంధనలు పాటించాలన్నారు. ఈ సమావేశంలో డా.పి.వి.సుధాకర్, కన్వీనర్ మరియు ఆంధ్రా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, డా.భాగ్యలక్ష్మి, పాథాలజీ ప్రొఫెసర్ డా.క్రిష్ణకిషోర్, డా.పద్మ గీతాంజలి తదితరులు హాజరయ్యారు.

# ముగిసిన శాసనాల చిత్ర ప్రదర్శన

## ప్రదర్శనను తిలకించిన పార్లమెంట్ సభ్యులు కె.హరిబాబు



ప్రదర్శన తిలకిస్తున్న ఎంపీ కె.హరి బాబు

ఆంధ్రా యూనివర్సిటీః ఆంధ్రవిశ్వ విద్యాలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఎపిగ్రఫికల్ ఫోటో ఎగ్జిబిషన్ ముగిసింది. ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో ఏయూ చరిత్ర విభాగం, ఆర్కిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఎపిగ్రఫి శాఖ మైసూరు సంయుక్తంగా ని మూడురోజులపాటు చారిత్రక ప్రాధాన్యం కలిగిన శాసన చిత్రాల ప్రదర్శన (ఎపిగ్రాఫికల్ ఫోటో ఎగ్జిబిషన్) ను నిర్వహించాయి. బుధవారం పార్లమెంట్ సభ్యులు ప్రదర్శనను తిలకించారు. విద్యార్థులకు, పరిశోధకులకు, చరిత్రకారులకు ఉపయుక్తంగా ఇటువంటి ప్రదర్శనలు నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, చరిత్ర విభాగాధిపతి ఆచార్య జాన్ బాబు, ఎపిగ్రఫీ నిపుణుడు రాఘవేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలి

## పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు





గోపాల్‌రెడ్డిని శాలువాకప్పి అభినందిస్తున్న ద్రోణంరాజు, బెహరా భాస్కరరావు

విశాఖపట్నం : కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని ద్రోణంరాజు అన్నారు. నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్‌గా కె గోపాల్ రెడ్డి నియమితులైన సందర్భంగా బుధవారం కాంగ్రెస్ కార్యాలయంలో గోపాల్‌రెడ్డికి పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కర రావు శాలువకప్పి కండువా వేసి అభినందించారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేఖ విధానాలను, గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి, సేవలు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసి తద్వారా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని చెప్పారు. వార్డు స్థాయి నుంచి నగర కాంగ్రెస్ కమిటీ నిర్వహించే కార్యక్రమాలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు, పార్టీ అధిష్టానానికి తెలియజేయాలని చెప్పారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రజా సమస్యలను కూడా సోషల్ మీడియాలో పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేసి తద్వారా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు సిఫారసుతో నియమించిన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు రఘువీరా రెడ్డి, మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్, రాష్ట్ర ఐటీ సెల్ ఛైర్మన్ డాక్టర్ బి సతీష్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# ఏక గవాక్ష విధానంతో పరిశ్రమల ప్రోత్సాహం

## నెల రోజుల్లో 13 పరిశ్రమలకు అనుమతులు


## జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం : పరిశ్రమల స్థాపనకు అందిన దరఖాస్తులను ఏకగవాక్ష విధానం ద్వారా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుందు జిల్లా కలెక్టర్ జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. డిసెంబర్ నెలఖరుకు పెండింగులోనున్న 14 దరఖాస్తులకు గానూ 13 దరఖాస్తులకు అను మతులు లభించగా, ఒక్క దరఖాస్తు తిరస్క రించబడిందని తెలిపారు. డిసెంబర్ 30 నుండి జనవరి 30 వరకూ 26 దరఖాస్తులు అందా యని, వీటిని సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

రోలుగుంట మండలం కురుసుర్లపూడి గ్రామం వద్ద జ్ఞాన ప్రసూనాంబ కాజూ ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటుకు ముందుకు వచ్చిన పారిశ్రామివేత్తకు స్థానిక సర్పంచ్ పంచాయతీకి కాలుష్యం కలుగుతుందని చెప్పారని, అయితే వ్యక్తిగత కారణాల దృష్ట్యా తన దరఖాస్తును తిరస్కరించారని సదరు అభ్యర్థి కలెక్టర్‌కు వివరించగా జిల్లా పంచాయతీ అధికారి, కాలుష్య నియంత్రణ బోర్డులు ఆ గ్రామాన్ని తనిఖీ చేసి సమస్యను అధ్యయనం చేసి పరిష్కరించాలని సూచించారు. దివీస్ లేబరేటరీ వాహనాల పార్కింగు కోసం 73 సెంట్ల ప్రభుత్వ భూమిని మంజూరు చేయాలని ప్రతిపాదన పంపగా సిసిఎల్ఎ వద్దకు ఫైలు పంపాలని కలెక్టర్ సూచించారు. అవంతి కళాశాల నుండి దివీస్ కర్మాగారం వరకూ ప్రత్యా మ్యయ రహదారి కోసం ప్రతిపాదనలు కమిటీ ముందు పెట్టగా, జిల్లా పరిశ్రమల అధికారి తన రిమార్కులతో జిల్లా రెవెన్యూ అధికారికి ఫైలు పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల జిల్లా మేనేజరు రామలింగేశ్వరరాజు, ఎపిఐఐసి జోనల్ మేనేజర్లు, శాఖల అధికారులు, కమిటీ సభ్యులు హాజరైనారు.

# అగ్ని ప్రమాదంలో కుట్టుమిషన్ బడ్డీ దగ్ధం



అచ్యుతాపురం: మండల కేంద్రమైన అచ్యుతాపురం అచ్యుతా స్కూల్ ప్రక్కన జరిగిన అగ్ని ప్రమాదంలో ఈర్ని సాంభశివకు చెందిన తాటాకుల పాక (కుట్టుమిషన్ బడ్డీ) కాలిపోవడంతో 1,30,000 రూపాయల ఆస్థి నష్టం జరిగనట్లు బాదితులు బోరున విలపించారు. మంగళవారం రాత్రి సాంభశివకు చెందిన తాటాకుల పాకు ఆకస్మికంగా మంటలు వ్యాపించడంతో అందులో ఉన్న చెక్కలబడ్డీతో పాటు 3 కుట్టు మిషన్‌లు, 40 జతల బట్టలు, టైలరింగ్ బల్లలు పూర్తిగా అగ్నికి ఆహుతి అవడంతో 1,30,000 రూపాయల ఆస్థి నష్టం జరిగింది. దీంతో బాదితులు జీవనోపాది కోల్పోయి నిరాశ్రులయ్యారు. బాదితుడు తమకు వేరే జీవనాదారం ఏమీ లేదని అధికారులు స్పందించి తగు సహాయం చేయాలని కోరారు.

# రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ కార్యక్రమం

## ఫిబ్రవరి 6నుండి ప్రారంభం

**జాయింట్ కలెక్టర్ జి.సృజన**

విశాఖపట్నం : రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ కార్యక్రమం ఫిబ్రవరి 6వతేదీ నుండి తిరిగి మొదలు పెడుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సృజన తెలిపారు. ఈ రికార్డుల స్వచ్ఛీకరణ 2017 అక్టోబర్ 20వతేదీ నుండి మొదలు పెట్టడం జరిగిందన్నారు. జన్మభూమి కార్యక్రమం వలన కొద్దిరోజులు ఆగిందని, తిరిగి ఫిబ్రవరి నుండి మొదలు పెట్టాల్సిందిగా రెవెన్యూ అధికారులను ఆదేశించడంవ జరిగిందన్నారు. స్వచ్ఛీకరణలో తగు సూచనలు, సలహాలకు సంబంధించి ప్రత్యేక వర్కుషాపును నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని గ్రామాలలోను రెండు నెలల్లో పూర్తి చేసే విధంగా ప్రణాళికను రూపొందించాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని, వీటిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రెండు నెలల్లో పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవల్సిందిగా సూచించామన్నారు. స్వచ్ఛీకరణ కార్యక్రమానికి సంబంధించి గ్రామాల్లో ఎదురౌతున్న పలు ఇబ్బందులను గూర్చి రెవెన్యూ అధికారులు తనకు వివరించారన్నారు. వాటికి సంబంధించి తగు సూచనలను ఇవ్వడం జరిగిందని, స్వచ్ఛీకరణ వర్కుషాపులో ఆర్‌డిఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఎంఆర్‌ఓలు, డిప్యూటీ తహశీల్దారులు, ఆర్‌ఐలు, సర్వేయర్లు పాల్గొనగా స్టీల్‌ప్లాంట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు రెవెన్యూ విభాగానికి సంబంధించి ఎదురౌతున్న పలు సమస్యలపై పరిష్కారాలను వివరించారన్నారు.

# శ్రీ మహా కామేశ్వరి పీఠంలో మాఘమాస పౌర్ణమి పూజలు

## - గ్రహణం సందర్భంగా రాహు-కేతు పూజ



విశాఖపట్నం : పెందుర్తి సాధు మఠం దరి శ్రీ మహా కామేశ్వరి పీఠంలో మాఘ మాస పౌర్ణమి పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. తొలుత గోపూజ, అమ్మవారికి, మానసాదేవికి పంచా మృతాభి షేకాలు, అఖండ క్షీరాభిషేకాలు పీఠం మహర్షి యద్దనపూడి అయ్యన్నపంతులు అత్యంత వైభ వంగా జరిపించారు. అనంతరం యద్దనపూడి అయ్యన్నపంతులు గ్రహణం సందర్భంగా నవనాగ మండపారాధన, రాహు - కేతువులకు ప్రత్యేక పూజ, కాలసర్ప దోష నివారణ, నాగశాంతి మహా యజ్ఞం నిర్వహించారు. సంపూర్ణ చంద్ర గ్రహణం సంద ర్భంగా రాహువు-కేతువుల ప్రత్యేక అర్చన - హోమాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు అమ్మవారి పీఠం తలుపులు మూసి వేశారు. మరు నాడు ఉదయం 6 గంటలకు తెరచి ప్రక్షాళన కార్య క్రమం నిర్వహిస్తామని మహర్షి యద్దనపూడి అయ్యన్న పంతులు తెలిపారు.

## పెండింగ్‌లో వున్న కేసులను

# త్వరితగతిన పరిష్కరించండి

- భూసంబంధిత కేసులపై దృష్టిసారించాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్




విశాఖపట్నంః జిల్లాలో పెండింగ్‌లోవున్న భూసేకరణకు సంబంధించి కోర్టు కేసులను త్వరిగతిన పరిష్కరించడానికి తగు చర్యలు చేపట్టాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసుల పెండింగ్ గురించి అడిగి తెలుసుకుని ఫిబ్రవరి 5వ తేదీలోగా వాటికి సంబంధించిన ప్రతిపాదనలను పంపించాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీటికి సంబంధించిన ప్రతిపాదనలను పంపిస్తూ కావాల్సిన నిధులను మంజూరు చేస్తామని ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొన్న విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 21 కోర్టు కేసులు పెండింగ్‌లో వున్నాయని, వాటిలో 16 కేసులు రెవెన్యూ డివిజన్, రెండు కేసులు ఉడా, ఒకటి ఎపిఐఐసికి సంబంధించి, ఒక కేసు సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి ఒకటి స్టీల్ ప్లాంట్‌కు సంబంధించినదని తెలిపారు. ఈ కేసులన్నింటికీ సంబంధించి త్వరలో పరిష్కారిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో విశాఖ జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ రమణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్తిబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.



## మహామాఘపౌర్ణమి జాతరకు

# రూ॥ లక్ష విరాళం అందజేసిన దొరస్వామి



అచ్యుతాపురం: పూడిమడక మహా మాఘ పౌర్ణమి జాతరకు బ్రాండిక్స్ సంస్థ ద్వారా బ్రాండిక్స్ ఇండియా పార్ట్‌నర్ దొరస్వామి జాతర ఉత్సవ కమిటీ నిర్వాహకులకు 1,00,000 రూపాయలు విరాళం అంద జేసారు. బుదవవారం ఆయన మహా మాఘ పౌర్ణమి సందర్భంగా పూడిమడక సముద్రతీరంలో మాఘస్నానం ఆచరించి తీరంలో ఉన్న జగన్నాధ స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహిమచారు. దొరస్వామి మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలు భవిష్యత్ తరాల వారికి ఇలాంటి జాతర వలన తెలుస్తుందన్నారు. దేవుడు, ప్రకృతి పట్ల ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పూడిమడక సర్పంచ్ మేరుగు కొండమ్మ బాపునాయుడు, ఎమ్‌పిటిసి ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు, టిఎన్‌టియుసి జిల్లా అద్యక్షుడు వాసుపల్లి అప్పారావు, గ్రామ పెద్దలు గనగళ్ళ బాపయ్య, ఉమ్మిడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న బీమా పరిహారం పంపిణీ



భీమునిపట్నం : స్థానిక 21వ వార్డులో మృతి చెందిన మట్టా అప్పారావు భార్య మట్టా సత్య వతి కి, అదే విధంగా 23వవార్డు లో మృతి చెందినలంకా అప్పల రాం బార్య లంకా సూర్యకాంతం లకు చంద్రన్నభీమా పరిహారం క్రింద ఒకొక్కరికి రూ.5000 చొప్పున భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షులు గంటానూకరాజు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు ఏ ప్రభుత్వం చేయలేని విధంగా టిడిపి ప్రభుత్వం చేసినట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పైడిపల్లి ఎల్ల య్యమ్మ, మట్టాకొండ,దేవి, మారోజు సంజీవ్, గిడుతూరి శ్రీనివాసరావు, కాసరపు. నాగరాజు,అప్పికొండ నూకరాజు, శీరం రాము, ,జన్మభూమి కమిటీ సభ్యులు, భీమామిత్ర వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
అగ్నిమాపక సాధనములు నిర్వహణ
WAT-RSO-TENDER-03-2018, తేది. 22.01.2018
6.45.312/-
12.910/-
2.000/-
06.03.2018 1500
http://www.ireps.gov.in
PR-693/17-18

# విజయభాను సంపాదకీయం

## ఏకకాల ఎన్నికలు నష్టమే

ఏక కాల ఎన్నికల నినాదం వెనుక ప్రభంజన సిద్ధాంతం ఇమిడి ఉన్నదని చెప్పకతప్పదు. ఏదేమైనా విభిన్న జాతులు, సంస్కృతులు కలిగిన విశాల దేశంలో ఒకేసారి ఎన్నికల నిర్వహణ అనేది ప్రాంతీయ ఆకాంక్షలను మరుగుపరుస్తుంది. నిర్దిష్ట కాలపరిమితి లోపల ఎన్నికలు జరుపకూడదంటే ఎన్నికైన వారు నిరంకుశ పోకడలు పోయే ప్రమాదం ఉన్నది. ప్రజాస్వామ్య సౌధానికి మూలస్తంభంగా పరిగణించే ఎన్నికల ప్రక్రియను, కాలాపహరణంగా చూడటం, డబ్బు ఖర్చు కిందికి కుదించటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బడ్జెట్ సమావేశాలకు ముందు పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికలతోనే ప్రయోజనమని ప్రకటించటం చర్చానీయాంశమైంది. లోక్‌సభ, శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు జరిగితే ఖర్చు ఆదా, సమయం కలిసివస్తుందని, దేశమంతా దీనిపై విస్తృతంగా చర్చించాలని రాష్ట్రపతి సూచించారు. కొంతకాలంగా ప్రధాని మోదీ కూడా జమిలి ఎన్నికల గురించి చెప్పుకొస్తున్నారు. రాష్ట్రపతి ప్రసంగం కేంద్ర ప్రభుత్వ విధానాన్ని వెల్లడిస్తుంది. కనుక, జమిలి ఎన్నికలపై ప్రభుత్వం ఎంత పట్టుదలగా ఉన్నదో తెలుస్తున్నది. 2010లోనే బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వాణీ చట్టసభలకు నిర్దిష్ట కాలపరిమితి ఉండాలనీ, వాటన్నింటికీ ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. దీన్నే 2014లో బీజేపీ ఎన్నికల ప్రణాళికలో పొందుపరిచారు. ఇప్పుడు నరేంద్రమోదీ అవకాశం ఉన్నప్పుడల్లా ఒకే భారత్- ఒకేసారి ఎన్నికలు (వన్ ఇండియా-వన్ ఎలక్షన్) నినాదంగా బలంగా ముందుకుతెస్తున్నారు. అయితే దీన్ని బీజేపీ, దాని ప్రధాన మిత్రపక్షాలు మినహా వివి ధ రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు, వామపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. జమిలి ఎన్నిక ల నినాదం సమాఖ్యస్ఫూర్తికి విరుద్ధమని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాయి. కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు సుదర్శన్ నాచియప్పన్ నాయకత్వంలోని పార్లమెంటు స్థాయిసంఘం దీనిపై అధ్యయ నం జరిపి ఒకే దఫా ఎన్నికలను సమర్థించటం గమనార్హం. జమిలి ఎన్నికలు ఉంటేనే మంచిదనే వారు దీనివల్ల ఎంతో సమయం, ధనం ఆదా అవుతాయని అంటున్నారు. 1971 నుంచి ఎన్నికల కమిషన్ దాదాపు ఏటా దేశంలో ఏదో ఒక మూల ఎన్నికలు నిర్వహిస్తూనే ఉన్నది. సాధారణంగా లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ రెండున్నర నెలల పాటు సాగుతుంది. ఎన్నికలకు ముందే ఎన్నికల సంఘ ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుంది. దీంతో ఆ ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి వీలుండదు. కొత్త ప్రాజెక్టులు ప్రకటించకూడదు. ఎన్నికల సం ఘం అనుమతి లేనిదే ఉద్యోగులను కూడా బదిలీ చేయకూడదు. ప్రభుత్వ అధికారులు, నేతలు ఎన్నికల పనుల్లో నిమగ్నమవుతారు. ఒక్క మాటలో చెప్పాలంటే సమస్త యంత్రాంగం స్తంభించిపోతుం ది. కాబట్టి జమిలి ఎన్నికలే దేశాభివృద్ధికి అనువుగా ఉంటాయని వాదిస్తున్నారు. కానీ జమిలి ఎన్నికల ను వ్యతిరేకించే వారి వాదన కూడా బలంగానే ఉన్నది. జమిలి ఎన్నికలు దేశ సమైక్యతకు పట్టుకొమ్మగా ఉన్న సమాఖ్యస్ఫూర్తికి గొడ్డలిపెట్టని అంటున్నారు. మరీ ముఖ్యంగా నిర్దిష్ట కాలపరిమితి అనే పదాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా యి. రాజ్యాంగం ప్రకారం చట్టసభల పదవీకాలం ఐదేండ్లే అయినా గడువుకన్నా ముందే మధ్యంతర ఎన్నికలు జరుపటానికి రెండు సభలకూ చట్టబద్ధమైన హక్కు ఉన్నది. ఈ వెసులుబాటును హరిం చి నిర్దిష్ట తేదీల్లోనే ఎన్నికలు జరుపాలనడం రాజ్యాంగాన్ని వక్రీకరించడమే. కేంద్రంలో లేదా ఏదైనా రాష్ట్రంలో పాలక పార్టీ మెజారిటీ కోల్పోతే, కొత్త పద్ధతి ప్రకారం మధ్యంతర ఎన్నికలు జరుపటానికి వీలుండదు. గడువుకాలం దాకా అక్కడ రాష్ట్రపతి పాలన విధించాల్సి వస్తుంది. ఇది పూర్తిగా అప్రజాస్వామికం. జమిలి ఎన్నికల వాదాన్ని కొన్ని రాజకీయపార్టీలతో పాటు, రాజ్యాంగ నిపుణులు కూడా తీవ్రంగా వ్యతిరేకించటం పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశమే. స్వతంత్ర భారతంలో 1952 నుంచి 67 దాకా నాలుగుసార్లు లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకే సారి ఎన్నికలు జరుగుతూ వచ్చాయి. 1968, 69లలో కొన్ని రాష్ట్రాలను గడువుకన్నా ముందే రద్దుచేయటం, 1971లో పార్లమెంటుకు మధ్యంతర ఎన్నికలు జరుగటంతో దేశంలో ఎన్నిక ల గమనం గతి తప్పింది. ఈ కాలంలోనే దేశంలో ప్రాంతీయ పార్టీలు బలోపేతం కావటంతో పరిస్థితిలో గణనీయ మార్పువచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏకఛత్రాధిపత్యానికి తెరపడింది. ప్రాంతీయ ఆకాంక్షల వెలుగులో ఎన్నికల ఫలితాలు రావటం ప్రారంభమైంది. ఇందిరా గాంధీ హయాంలో కూడా ఓ దశలో జమిలి ఎన్నికల వాదం ముందుకువచ్చింది. కానీ ఆ వెనువెంటనే ఆమె ప్రభ కొడిగట్టడంతో ఆ వాదం కనుమరుగైంది.

## అందరికీ ఆదర్శం ధర్మసాగరం గ్రామం

### ఎన్‌వైకె యూత్ కోఆర్డినేటర్ చందన

నర్సీపట్నం : యువ శక్తిని మేల్కొలిపి ప్రభుత్వ కార్యక్రమాలను అవగాహనతో ఉపయోగించుకుని నర్సీపట్నం మండలం ధర్మసాగరం గ్రామం అందరికి ఆదర్శంగా నిలిచిందని నెహ్రూ యువక కేంద్రం యువ సమన్వయకర్త చందన పేర్కొన్నారు. అంతర్ రాష్ట్ర సాంస్క అతిక అవగాహనలో భాగంగా పంజాబ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 100 మంది యువత ధర్మసాగరంలో అమలు జరుగుతున్న అభివ అద్ధిని పరిశీలించారు. క్రాంతి సాంస్క అతిక గ్రామాభివ అద్ధి సంఘం సహకారంతోఈ ప్రాంతపు సాంస్క అతిక జీవన శైలిని అధ్యయనం చేశారు. ఈ సందఠరేగా ఏర్పాటుచేసిన సభలో చందన మాట్లాడుతూ మనదేశంలో వివిధ రాష్ట్రాలు, సంస్క అతులు, సాంప్రదాయాలు ఉన్నాయని అయినప్పటికీ భారతదేశమంతా ఒక్కటే అనే భావంతో యువతకు రాష్ట్రాల ప్రదేశాల సంస్క అతి సంప్రదాయాలు, అభివ అద్ధి పరిచయం చేస్తున్నట్లు తెలిపారు. "ఏక్ భారత్..శ్రేష' భారత్" లో భాగంగా 50 మంది పంజాబీ యువతి యువకులు ఆంధ్రప్రదేశ్ లో వివిధ జిల్లా ల నుండి 50 యువత పాల్గంటున్నట్లు తెలిపారు. ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ గ్రామానికి ఏమైనా చేయాలనే తలంపుతో మొదలై యువకులు మహిళలు లను కార్యోన్ముఖులను చేయడం ద్వారా ఊహించని అభివ అద్ధి తో పాటు అవార్డులు కూడా వచ్చాయన్నారు. తలచుకుంటే యువత ఏదైనా చేసి నిరూపించగలరని నిరూపించారన్నారు. వివిధ శాఖల అధికారులు తమకు సహకరించాలని మంత్రి అయ్యన్న పాత్రుడు భార్య పద్మావతి గ్రామాన్ని దత్తత తీసుకొని మార్గనిర్దేశం చేశారని చెప్పారు. అందరిలో అవగాహన కలిగిస్తూ అంచెలంచెలుగా అభివ అద్ధి సాధించామన్నారు. గ్రామాన్ని సందర్శించిన పంజాబ్ కు చెందినయువత మాట్లాడుతూ మనం కలసికట్టుగా పని చేయడం, ప్రణాళికాయుతంగా నడిపించే నాయకత్వం మూలంగా గ్రామం ఇంతటి ఘనతను సాధించిందన్నారు. స్త్రీ శక్తి యువశక్తి కలిస్తే ఎంతో సాధించవచ్చని నిరూపించారని గుంటూరు నుండి వచ్చిన శ్రీనివాసులు పేర్కొన్నారు. అశోక్ కుమార్ సింగ్, దేవిక గ్రామస్తుల కలిసికట్టు తనాన్ని, సూర్తేని మెచ్చుకున్నారు. అనంతరం స్థానిక మహిళలు కోలాటం, గ్రామస్తులు భజన, యువకుల ధింసా నఅత్యం ప్రదర్శించగా పంజాబ్ యువత భాంగ్రా నాట్యం తో అలరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.వి.రమణ ఎంపిడిఒ జయ మాధవి, క్రాంతి సాంస్కృతిక సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు(బుజ్జి), వెలుగు ఏపీఎం సత్తిబాబు, ఉపాధి హామీ పథకం ఏపిఒ సూర్యమణి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్‌వైకె కోఆర్డినేటర్ చందన




గ్రామంలో పర్యటిస్తున్న దృశ్యం

## మతోన్మాద శక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం: మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ మండలం, సినీగోటనీ గ్రామంలో బైబిల్‌ను దగ్ధం చేసిన మతోన్మాద శక్తుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ డిమాండ్ చేసింది. బుధవారం జివియంసి గాంధీ విగ్రహం నుంచి ఈ ఘటనకు నిరసనగా ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి చైతన్య మాట్లాడుతూ కొందరు క్రైస్తవులు బైబిల్‌ను పంచుతుండగా కొంతమంది మతోన్మాద శక్తులు వీరిని అడ్డుకుని వీరి చేతుల నుంచి బలవంతంగా బైబిల్‌ను తీసుకుని పెట్రోల్ పోసి దగ్ధం చేశారని ఆరోపించారు.

క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన మతోన్మాద శక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.కీర్తన, అబ్రహం, సూర్యకాంతం, సత్తిబాబు, టి.డాని యల్ తదితరులు పాల్గొన్నారు.

## పందుల పెంపకందారులను వేధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం: పందుల పెంపకందారులను నిత్యం వేధిస్తున్న అధికారులపై కేసులు నమోదు చేసి చట్టపర చర్యలు తీసుకోవాలని పెందుర్తి పందుల పెంపకం దారులు డిమాండ్ చేశారు. తమను బెదిరిస్తూ ప్రతినెల తమ వద్ద నుంచి పెద్ద మొత్తంలో లంచాలు గుంజుతున్నారని ఆరోపించారు. బుధవారం జివియంసి గాంధీ విగ్రహం దగ్గర పి.వి.గిరిధర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అధికారులు తీరునకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పందుల పెంపకందారుల ప్రతినిధులు వాడపల్లి రాము, పెండ్రి రమణ, వాడపల్లి మేరీ, డుంబారి రమణ, అసనాలు అప్పన్నలు మాట్లాడుతూ జివియంసిలో పిగ్ షూటర్‌గా పనిచేస్తున్న నాయుడు, డ్రైవర్‌సాయి, ఇన్‌స్పెక్టర్ వాసులు తమను వేధిస్తున్నారని ఆరోపించారు. వారు అడిగింది ఇవ్వకపోతే తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. వీరి వేధింపుల నుంచి తమను కాపాడాలని విన్నవించుకుంటున్నారు. అలాగే వీరిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### కబడ్డీ పోటీల విజేతలకు నగదు అందజేసిన వాసుపల్లి



అచ్యుతాపురం: పూడిమడకలో మహామాఘపౌర్ణమి సందర్భంగా బీచ్‌బాయ్స్ ఆద్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజేతలకు బుదవారం వైఎస్ఆర్‌సిపి నాయకులు వాసుపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా నగదు అందజేసారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక దృఢత్వం పెంపొందిచుకోవచ్చన్నారు. పండుగల సందర్భంగా యువకులు కబడ్డీ పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. యువత క్రీడలు నిర్వహించడంతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టాలని దానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.

### లిలుఫిన్ పార్మ వితరణ

పరవాడ : మండలంలోని ఓడిఎప్ గ్రామాలుగా ఎంపికైన వెన్నలపాలెం, భరిణికం గ్రామాలలో లుపిన్ పార్మా పరిశ్రమ సియస్ ఆర్ నిధులతో వ్యక్తిగత మరుగుదోడ్లు చెక్కులను బుదవారం పరవాడ మండలపరిషత్ కార్యాలయంలో వెన్నపాలెంలో 44 మంది, భరిణికం 16మంది లబ్ది దారులకు రూ. 3లక్ష ల చెక్కులను పెందుర్తిఎమ్మెల్యే బండారు సత్య నారయణమూర్తి చేతులమీదగా పంపీణీ చేశానేజ అలాగే లంకెలపాలెం ఉన్నత పాఠశాలలో రూ.8లక్షల వ్యయంతో నిర్మించిన బోరుబావి,ఆర్ ఓ ప్లాంట్ , హ్యాండ్ వాష్ లను ప్రారంభించారు.

## కవి సమయం

### శ్రీకృష్ణ దేవుడు

అదిగదిగో దేవుడు
శ్రీ కృష్ణ దేవుడు
సర్వ మంతా వున్నాడు.
పరమాత్ముని తలచుటయే పుణ్యమైన దినమని
ప్రతి దినము పరమావది మీరని
గోవర్ధన గిరినెత్తి-భయమన్నది పోగొట్టి
వెతలు మోత మోసిరి- ప్రజలు చెంత నిలిచిరి
క్షణమంత పిలుపుతో - సాయమెంతో వుందని
శ్రమజీవన సాధనలో - సర్వజీవ రాసివి;
కొరత లేని జీవనం - ప్రతి ప్రాణికి ప్రాప్తివి.
పాడగా పాటయందు
ఆడగా ఆటయందు
పనిపాటులు యందును
చిత్తం, శరణం అనుకొని
లేనిదంటు తీరెను
ఉన్నదెంతో యిచ్చెను
విశ్వమంత దివ్యము - దివ్యమైన తేజము.

కవిత రచన :
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

## పంచాంగం


మాసం : మాఘ; తిథి : బహుళ పాడ్యమి సా.5.44; ఆశ్లేష సా.5.12; ఉ.వ.6.39ల 8.09 తె.వ.4.37ల 6.08

గురువారం 01-02-2018

**మేషం** : ప్రైవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమిత పడతారు. ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్ర బృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘ కాలికంగా వేధిస్తున్న సమ స్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపా రాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవ దర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజ యాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బం దులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యో గస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయా ణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అను కూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

# సాయిబాబా చిన్న కథలు

## సంకీర్తన



### మనస్యేకం వచస్యేకం కర్మణ్యేకం మహాత్మనం

రాజు మరల మన్‌సూరితో "అయ్యా! మా మాట విను. అహం బ్రహ్మాస్మి" అని జపించడం వదిలిపెట్టు" అన్నాడు.

"రాజా! నేను నా ప్రాణాన్ని వదులుతాను. కానీ ఆ దివ్య వాక్యము నుచ్చంరించకుండ వుండను. అయ్యా! నన్ను ఏ కారణంచేత ఇలా శాసిస్తున్నారు? సత్యమునే పలుకుతున్నాను నేను. సత్యమే భగవంతుడు. భగవంతుడే సత్యము. నేనే కాదు దైవము. మీరు కూడా దైవమే. అందరూ దివ్యాను భాతులే" అని నిర్భయంగా పలికాడు. రాజు నయూనా భయూనా అతనిని హెచ్చరించాడు. కానీ మన్‌సూరి విన లేదు. రాజు అతనికి శిక్ష విధించాడు. మన్‌సూరి రెండు చేతులను ఖండించమని ఆజ్ఞాపిం చాడు. అతడు చేసిన నేరము దైవధిక్కారము. రాజ ధిక్కారము అని చెప్పాడు.


రాజభటులు మన్‌సూరి రెండు చేతులను ఖండించమని ఆజ్ఞాపించాడు. అతడు చేసిన నేరము దైవధిక్కారము. రాజధి కారము అని చెప్పాడు.

రాజభటులు మన్‌సూరిని గట్టిగా పట్టుకుని తమ ఖడ్గములను పైకి ఎత్తారు రాజభటులు. మన్‌సూరి ధైర్యంగా, బిగ్గరగా " అహం బ్రహ్మాస్మి" అని చిరునవ్వుతో పలుకుతూండడం చూసి ఆశ్చర్యపడ్డారు.

### 'హస్తస్య భూషణం దానం'

పూర్వం పారిస్‌లో ఒక వృద్ధ స్త్రీ వుండెడిది. ఆమె ధనవంతరాలు కాదు. మరీ పేదరాలు కాదు. తన వద్ద ఉన్నదానితో దుప్పట్లు కొనేది. రాత్రి పూట వీధులలోకి వెళ్లి అక్కడక్కడా చలికి ముడుచుకుని ఉన్న వారి మీద కప్పేసి వచ్చేది. కొంతకాలానికి ఆమె వద్ద ఎక్కువ డబ్బు లేకపోయినా ఈ కార్యము చేసేది. భగవదనుగ్రహం వలన ఆమె చేసే ఈ దానం దినదినమూ సాగుతూనే వచ్చింది. ఆమె త్యాగ గుణము కూడా పెరుగుతూ వచ్చింది. తనకు వసత ఉన్నప్పుడు ఒక బండిలో దుప్పట్లు వేసుకుని అందరూ నిద్ర పోయిన తరువాత చలిలో నిద్రిస్తున్న వారి మీద కప్పివచ్చేది. ఈ విధంగా అతి గుట్టుగా గుప్తంగా దావము చేస్తుండెడిది. కొంత కాలానికి ఆ ఊరి ప్రజలు ఆమె సేవను, త్యాగాన్ని గుర్తించారు. అయితే ఆమె ఎప్పుడూ ఆమె తల క్రిందకు వంచుకునే నడిచేది. కొందరికి అర్థము కాలేదు - ఆమె ఎందుకా విధంగా తలవంచుకుని వుండేదో. ఒక రోజు కొందరు "మీరింత త్యాగబుద్ధితో ఇంతమంచి పని చేస్తున్నారు కదా! మీకు ఎందుకు సిగ్గు. చక్కగా తల ఎత్తుకుని వుండవచ్చు కదా!" అని ప్రశ్నించారు.


అప్పుడా వృద్ధురాలు "నాయనలారా! తల యెత్తుకుని తిరగడం నాకు అవమానకరంగా వుంటుంది. ఎందుచేత నంటే భగవంతుడు సహస్ర చేతులతో నాకు ఎన్నో అందిస్తున్నాడు. నేను ఈ ఒక్క చేతితోనే కదా దానము చేస్తున్నాను. ఇది అవమానకరం కాదా!" అని సమాధానమిచ్చింది. దానం చెయ్యాలి. అది గుప్తంగా చెయ్యాలి.



కుడిచేతితో ఇచ్చింది ఎడమ చేతికి తెలియకూడదు అంటారు. ధనమునకు దానము వలననే సార్థకత. ... **సశేషం**

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# హిందూ బాబాయ్ ఇక లేరు


హిందూ రిపోర్టర్ చలపతిరావు

విజయనగరం : హిందూ స్టాఫ్ రిపోర్టర్ వి. చలపతిరావు ( సీనియర్ జర్నలిస్ట్,) మంగళవారం అర్ధరాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. దక్కన్‌క్రానికల్‌లోను, హిందూ పత్రికలోనూ కొన్నేళ్లుగా జర్నలిస్టుగా పనిచేస్తూ అందరి మన్ననలనూ పొందారు. నిజాయితీకి నిబద్ధతగా, ఆదర్శవంతమైన జర్నలిస్టుగా వెలుగెందుతూ అందరితో కలిసిమెలసి ముందుకు వెళ్లేవారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల విజయనగరం జిల్లా జర్నలిస్టులు, రాజకీయనాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తీవ్ర సంతాపం ప్రకటించారు. జర్నలిస్టు మిత్రులందరు బాబాయ్‌గా నిత్యం పలకరించే చలపతిరావు తన 67 ఏట కూడా నేటితరం జర్నలిస్టులతో సమానంగా చురుగ్గా పనిచేయటం పలువురికి స్ఫూర్తి నిచ్చేది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ సందర్భంగా ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు దిమిలి అచ్యుతరావు, జిల్లా నాయకులు శివప్రసాద్, పాత్రో, వై.ఎస్.పంతులు, రాధాకృష్ణ, కఠారి రవి, పంచాది అప్పారావు, లింగాల నరసింగరావు, రామకృష్ణ, భరద్వాజచక్రవర్తి, గొట్టాపు త్రినాధ్, ఆలవిల్లి కిశోర్, సుబ్బారావు, శ్రీను, ఎం.విజయభాస్కర్, ఎమ్.ఎస్.ఎన్.రాజు, వేదుల సత్యనారాయణ, రొబ్బి దాలిరాజు, మూర్తి తదితరులు ఒక ప్రకటనలో తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

### సంస్థ సేవలకు సానుకూలత

# తేరాపద్ పై ప్రశంసలు




విజయనగరం : గత 35 ఏళ్ళుగా వివిధ రంగాల్లో అనేక సేవలందిస్తున్న అఖిల భారత తేరాపద్ మహిళా మండలి (విజయనగరం) సేవలను భారత తేరాపన్ ప్రశంసించింది. జిల్లాలో లనేక మంది విద్యార్థులకు, బధిరులకు వారు చేస్తున్న సేవలను బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించింది. అనంతరం రుణ్మిణీ సదన్‌లో జరిగిన కార్యవర్గ సమావేశంలో అఖిల భారత మండలి కార్యదర్శి నీలం సెధీహై మాట్లాడుతూ జిల్లాలో గజపతినగరం సమీపానగల గుంకలాం గ్రామంలో ఉన్న పాఠశాలను దత్తత తీసుకుని అక్కడ విద్యర్థులకు కాలవసిన వసతులు,

తదిత సౌకర్యాలు సమకూర్చటంలో మండలి చేసిన సేవలు అనిర్వచ నీయమన్నారు. జిల్లాలో 57 ప్రాజక్టులను చేపట్టి వాటితో పాటుగా స్వచ్ఛభారత్ తదితర అంశాలపై కూడా దృష్టి పెట్టి వాటిని విజయ వంతంగా పూర్తిచేటం మండలి తీసుకున్న చొరవకు నిదర్శనమని తెలిపారు. రానున్న రోజుల్ల ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని జిల్లా అధ్యక్షురాలు కుసుం సజ్జర్ తెలిపారు. ఈ కార్యకమంలో అఖిలభారత మండలి కమిటీ సభ్యులు ప్రభా దుగర్, సలహాదారులు సరోజ బండారి, జిల్లా అధ్యక్షురాలు కుసుం సజ్జర్‌లతో పాటు అఖిల భారత మండలి, రాష్ట్రమండలి సభ్యులు తదితర గౌరవ అతిధులు పాల్గొన్నారు.

### వరలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన

# ఎంపీపీ, టీడీపీ జిల్లా రూరల్ మహిళలు




భీమునిపట్నం : ఆనందపురం మండలం, పందలపాక గ్రామంలో పురుగుల మందు తాగి మృతి చెందిన వరలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా టీడీపీ రూరల్ మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, భీమిలి ఎం.పి.పి.యరబాల కృష్ణవేణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి. సరోజిని, కార్యవర్గ సభ్యులు వి.లక్ష్మి ఈ సందర్భంగా లీలావతి మృతు రాలి బంధువులతో మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యం కలిగి ఉండాలనీ అన్నారు. చిన్నప్పటి నుండి వారిని పెంచి పెద్ద చేసి వాళ్ళను ప్రేమ పేరుతో మోసం చేసిన మగవారికి తగిన గుణ పాఠం చెప్పాలని తెలిపారు. అంతేగాని ఈ విధంగా ఆత్మ హత్యలు చేసుకోవడం చాలా బాధాకరం అనీ అన్నారు. ఎం.పి.పి. యరబాల. కృష్ణవేణి మాట్లాడుతూ ఇప్పుడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ఉండేవిధంగా ఆత్మస్థైర్యం కలిగి ఉండాలని అన్నారు. అనంతరం మృతిరాలి తల్లిదండ్రులు కు దైర్యంగా ఉండాలని చెప్పారు.

### వచ్చే నెల 15లోగా మరుగుదొడ్లు పూర్తి చేయాలి

కొయ్యూరు : వచ్చే 15వ లోగా మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపిడిఒ ఇమ్మానుయేల్ ఆదేశించారు. చాలా చోట్ల నిర్మాణాలు ప్రారంభం కాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.


# గ్రహణం అనుకూలంగా మార్చుకుంటే చంద్రమహాదశ



విజయనగరం : సుమారు 151 ఏళ్ళ తరువాత అరుదుగా వచ్చే సంపూర్ణ చంద్ర గ్రహణాన్ని ఎవరైనా తిలకించవచ్చని శాస్త్రజ్ఞులు స్పష్ట చేశారు. ఒకేసారి మూడు రంగుల్లో కన్పించే ఈ గ్రహణం వల్ల అనేక భౌగోళిక మార్పులపై పరిశోధనలకు అనుగు ణంగా ఉంటుందని చెబుతున్నారు. గ్రహణ సమయంలో గురువు ఉపదేశించిన మంత్రాలు పఠిస్తే ఒక ఏడాదిలో చేసి పూజలకు సమానమని పలువురు తెలిపారు. ఇష్టదేవతలను గ్రహణ సమయంలో ప్రార్థిస్తే సకల పాపాలు హరించి చంద్రమహాదశ కలుగుతుందని పలువురు విశా్వసం వ్యక్తం చేశారు. సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా విజయనగరం జిల్లాలోని పలు దేవాలయాలు మూసివేశారు. ఉదయం నుంచి యధావిధిగా పూజలు నిర్వహించిన తరువాత 10 గంటల నుంచి గర్భగుడిని మూసివేశారు. గురువారం ఉదయం సంప్రోక్షణ తరువాత దేవాలయాలను మళ్లీ తెరుస్తారు. అనంతరం భక్తుల దర్శనానికి అనుమతి ఇస్తారు. జిల్లాలోని ప్రముఖ దేవాలయాలైన పైడితల్లి అమ్మవారి దేవాలయం, కన్యకాపరమేశ్వరి ఆలయం, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం, రామతీర్థంలోని సీతారామస్వామి ఆలయం, తోటపల్లిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం, బొబ్బిలి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం, పుణ్యగిరి శివాలయం తదితర దేవాలయాలు కూడా మూసివేశారు.




# విస్తరణ వ్యర్థాలు వేయడం మానాలి


వ్యర్థాలు చూపుతున్న రైతులు

రావికమతం : రావికమతం మండలం కొత్తకోటలో విస్తర్ణ వ్యర్థాలు పంట పొలాల దగ్గర్లో వేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామానికి చెందిన దుప్పట్ల సూరిబాబు, కొసిరెడ్డి రాజుబాబు, అడ్డూరి రామారావు, సోమిరెడ్డి కన్నంనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ విస్తర్ల వ్యర్థాలను గ్రామ శివార్లలో రోడ్డుకు ఇరు వైపులా వేయడంతో పాటు కొన్ని చోట్ల తగుల బెడుతున్నారన్నారు. ఈ మంటలు వ్యాపించి కొన్ని చోట్ల పచ్చని చెట్లు అగ్నికి ఆహుత వుతున్నాయన్నారు. అంతేకాకుండా చుట్టు పక్కల ఉన్న చెరకు, సరుగుడు తోటలు మంటలు వ్యాపిస్తుం డటంతో వాటికి కాపలా కాయాల్సి వస్తుం దన్నారు. ఒక పక్క ప్రభుత్వాలు ప్లాస్టిక్‌ని నిషేదిం చినప్పటికీ ఆ అధికారులు వీటిపై దృష్టి పెట్టక పోవడంపై వారు ఆగ్రహించారు. దీనిపై పోలీసు లతో పాటు పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదు చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

### అంగరంగ వైభవంగా

# మాధవస్వామి తీర్థం



పరవాడ: పరవాడ మండలములో గల ముత్యాలమ్మపాలెం గ్రామంలో బుధవారము మాధవస్వామి తీర్థం అంగరంగ వైభవంగా జరిగింది. పరిసర ప్రాంత ప్రజలు అంతా రాత్రంతా జాగారము వుండి బుధవారము భక్తులు వేకువజాము నుండి సమీపంలో గల మాధవస్వామి ఆలయం వద్దకు చేరుకుని పూజలు నిర్వహించారు. భక్తులతో ముత్యాలమ్మ పాలెం సముద్రతీరం అంతా కిక్కరిసి పోయింది. మంగళవారము రాత్రి కోలాటములు, చిటికలు భజనలు, సంస్కృతి కార్య క్రమాలు ప్రజలను ఎంతగానో అకట్టు కున్నాయి.

పరవాడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్వామి నాయుడు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. అధికసంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

### జీడి రైతు సంఘాలకు రూ.100 కోట్లు

నాతవరం : మధ్యవర్తుల జోక్యం లేకుండా జీడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రపంచ బ్యాంకు సహకారం అందిస్తుందని డిఆర్‌డిఎ పిడి సత్యసాయిశ్రీనివాస్ తెలిపారు. ప్రపంచ బ్యాంక్ ప్రతినిధి రాజ్‌గగూల్‌తో కలిసి రాజుపేట అగ్రహారం, ఎంబి.పట్నం, నాతవరం గ్రామాల్లో ఆయన పర్యటించారు.జిల్లాలో 14 మండలాల్లోనూ జీడి రైతుల గ్రూపులకు రుణాలు మంజూరు చేయడానికి రూ.100 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఒక్కొక్క జీడి రైతు గ్రూపునకు రూ.10వేల వరకు రుణం ఇవ్వనున్నామన్నారు. రైతులు పండించిన జీడి పిక్కలకు గిట్టుబాటు ధర కల్పించడం, అలాగే గొర్రెల పెంపకానికి రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలలో 25వేల మంది సాధికార మిత్ర సభ్యులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం మంగ తదితరులు ఉన్నారు.

# బాబాయి సేవలు అనిర్వచనీయం



విజయనగరం: నిబద్ధత కలిగిన జర్నలిస్టుగా పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన విజయనగరం జిల్లా హిందూ దినపత్రిక జర్నలిస్టు అకాల మరణం పత్రికా రంగానికే లోటుఅని ఏ.పి.యు.డ.బ్ల్యు.జె జిల్లా అధ్యక్షులు వి..మహాపాత్రో అన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా పత్రికా రంగానికి విశేష సేవలు చేశారని ఆయన కొనియాడారు. మంగళవారం రాత్రి గుండెపోటుతో కన్ను మూసారని తెలిపారు. ఈ మేరకు ఏ.పి.యు.డబ్లు.జె. బుధవారం సాయంత్రం సంతాప సభ నిర్వహించింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ ఎపియుడబ్ల్యుజె కోసం అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారని వారు చూపిన చొరవ..ఇచ్చిన సలహాలు మాకు శిరోధార్యమని తెలిపారు. ఈ సభలో యూనియయనఽ ప్రతినిధులు´శివప్రసాద్, పాత్రో, వై.ఎస్.పంతులు, రాధాకృష్ణ, కఠారి రవి, పంచాది అప్పారావు, లింగాల నరసింగరావు, రామకృష్ణ, భరద్వాజ చక్రవర్తి, గొట్టాపు త్రినాధ్, ఆలవిల్లి కిశోర్, సుబ్బారావు, శ్రీను, ఎం.విజయభాస్కర్, ఎమ్.ఎస్.ఎన్.రాజు, వేదుల సత్యనారాయణ, రొబ్బి దాలిరాజు, మూర్తి తదితరులు తమ ప్రగాఢ సంతాపం తెలుపుతూ నివాళులు అర్పించారు.

# సమాచార హక్కు నిరాహారదీక్షను విజయవంతం చేయాలి

సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు జక్కు నర్సింహమూర్తి

నర్సీపట్నం : సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం నర్సీపట్నం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద చేపట్టనున్న నిరాహారదీక్షకు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, కార్య దర్శులతో పాటు సమాచార హక్కు కార్యకర్తలు, ఉద్యమకారులు అందరూ హాజరు కావాలని సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు జక్కు నర్సింహమూర్తి ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో సమాచార కమిషనర్లను నియమించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నియమించకుండా తాత్సారం చేస్తుందని, రెండు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత తెలంగాణాకు ఇప్పటికే ప్రత్యేక కమిషనర్‌ను నియమించారని, కానీ ఆంధ్రప్రదేశ్‌లో తక్షణమే నియమించాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ కమిషనర్లను నియమించకుండా తాత్సారం చేస్తుందన్నారు.

ఈ మేరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఒక్క రోజు నిరాహారదీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ మేరకు విశాఖపట్నం జిల్లా నుంచి నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కావున జిల్లాలోని అన్ని మండలాల నుంచి స్వచ్ఛంధ సంస్థల కార్యకర్తలు, ఉద్యమకారులు, సమాచార హక్కు ప్రతినిధులు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

### ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

యలమంచిలి రూరల్ : పట్టణంలోని మెయిన్‌రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వ్యాపారులు తమ దుకాణాలను నిర్వహించరాదని టౌన్ ఎస్సై గొర్లె నారాయణరావు అన్నారు. టౌన్ స్టేషన్‌లో మెయిన్ రోడ్డుపై చిరు వ్యాపారులకు కౌన్సి లింగ్ నిర్వహించారు.

**డాక్యుమెంట్లు పోయినవి**

తే 27-12-2017దిన నేను కార్‌షెడ్ జంక్షన్ పి.ఎం.పాలెం విశాఖపట్నం వచ్చుసరికి నా యొక్క స్థలం ఒరిజినల్ డాక్యుమెంట్లు 1460/1995 dt 15-11-1995 మరియు 107/1998 dt 7-2-1998 పోయినవి. ఎవ్వరికైనా పై డాక్యుమెంట్లు దొరికిన యెడల క్రింది అడ్రసుకు అందజేయగలరు.

S.D. హరిప్రసాద్ ఆచారి
79/A, RK Nagar,
P.M.Palem,
VSP- 41
Cell No: 9550759890

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc.,
M.A., M.Com., M.Sc.,
All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

BEFORE THE HONOURABLE EPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM
Dispute.No.307 /2017

BETWEEN:
M/s.Kapil Chits (Kosta)Pvt.Ltd,
Waltair Branch,Visakhapatnam ...Disputant
AND
Sri.S.Venugopala Rao &Others ...Opponents

OP2 : Pukkella Venkata Thula i Krishna Rao, S/o.Thula i Raju, Hindu, Aged 57 year, R/o.D.No.45-50-22/1, Abid Nagar, Akkayyapalem, Visakhapatnam.

OP3: Puppala Venkata Satyanarayana Vara Prasad, S/o.Joga Rao, Hindu,Aged 52 year, R/o.D.No.38-38-72, Bhaskara Garden, Marripalem, Visakhapatnam.

NOTICE

Please take notice that the above named Di putant ha instituted the above Dispute again t for you recovery of Di pute amount with ubsequent intere t and cost ,and the Honourable Court order notice to you through thi publication.Hence you are here by Noticed to appear in the above court in per on or by a pleader duly instructed and able to answer all material que tion relating to the above Di pute on **15-02-2018 at 10.30 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in yourabsence.

**Adjournment Date :15-02-2018**

Sri.A.VENKATESWARA RAO,
& Sri.P.RATNA KUMARI,
ADVOCATES,
VISAKHAPATNAM.

# గిన్నీస్ బుక్‌లో నాకూ ఒక పేజీ కావాలి


నీటిపై ఆసనాలు వేస్తున్న చిన్నారి

నర్సీపట్నం : స్థానిక శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న చిన్నారి కలగర్ల సాహితి ' నా కోసం గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఒక పేజీ ఉండాలి ' అంటోంది. నేలపై ఆసనాలు వేయడం పరిపాటి. పట్టుదలతో తనకంటూ ఒక ప్రత్యేకత ఉండాలనే దృష్టిలో ఆరవ ఏట నుండే ఈతలో ప్రతిభ కనబరుస్తున్న ఈ చిన్నారి, నీటిపై ఆసనాలు మొదలుపెట్టింది. తల్లి నాగజ్యోతి, పాఠశాల గురువుల ప్రోత్సాహంతో ప్రత్యేక అభ్యసనాలు చేస్తున్న సాహితి అంతర్జాతీయ స్థాయిలో తన ప్రతిబ చూపి గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరు నమోదు కావాలని, డాక్టరు చదివి ఆసనాలు నేర్పే గురువు కావాలన్నది తన జీవితాశయమని అంటోంది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో పాఠశాల ప్రిన్సిపాల్ అయిన మండ సూర్యనారాయణమూర్తి, ఆర్ఐ.మాకిరెడ్డి రమణ, ఏజిఎం సురేష్ చిన్నారిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సూర్య నారాయణమూర్తి మాట్లాడుతూ సాహితి గిన్నిక్ బుక్‌లో రికార్డు సాధించేందుకు పాఠశాల తరపున తాను కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ సంతోష్, ఇన్‌చార్జ్ సురేంద్ర, ప్రైమరీ ఇన్‌చార్జ్ మైథిలి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


చిన్నారిని అభినందిస్తున్న దృశ్యం

# స్పోర్ట్స్ అధికారులతో మంత్రి మల్లాడి సమీక్ష



యానాం : క్రీడల అభివృద్ధికి తీసుకోవలసిన అంశాలపై స్పోర్ట్స్ అధికారులతో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో స్పోర్ట్స్ అధికారి కిషోర్ సమక్షంలో వివిధ కోచ్‌లతో చర్చించారు. రానున్న కాలంలో క్రీడాకారులకు కల్పించుచున్న సదుపాయాలపైన, స్పోర్ట్స్ వసతి గృహ నిర్మాణానికి తీసుకోవలసిన అంశాలపైన చర్చించారు. నేషనల్ క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు కోచ్ నియామకాలు తదితర అంశాలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుభ్రమణ్యేశ్వర రావు, విద్యాశాఖ అధికారి కాలేసాయినాథ్, శాయి అధికారి రాయుడు, పలువురు కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 6 కోట్ల పనులకు ఇ-టెండర్లు

యానాం : యానాం ప్రజాపనుల శాఖ ద్వారా రూ. 6 కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు ఇ-టెండర్లు వేశారు. బుధవారం ఉదయం స్థానిక ప్రజాపనులశాఖ కార్యాలయంలో ఇ-టెండర్లు పనులకు వివిధ కాంట్రాక్టర్లు నుండి ఆన్‌లైన్ ద్వారా, బాక్సులో టెండర్లు వేసే విధానానికి అధికారుల ఏర్పాట్లుచేశారు. దీంతో స్థానికంగా ఉన్న కాంట్రాక్టర్లు బాక్సులో టెండర్లు వేయగా పుదుచ్చేరిలో ఉన్న పలువురు కాంట్రాక్టర్లు ఆన్‌లైన్‌ద్వారా టెండర్లు కోడ్ చేశారు. టైటల్ లాక్ వద్ద నుండి గోదావరి వెంబడి శివంబాత్ వరకు రూ. 6 కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు ఇ-టెండర్లు వేశారు. ఈ టెండర్లను ప్రజాపనుల శాఖ అధికారుల సమక్షంలో తెరవనున్నారు. ఈ పనులు ఎవరికి దక్కేవి అధికారుల వెల్లడించనున్నారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి గతంలో ప్రజలు అందరూ ఉదయం, సాయంత్రం వాక్‌వే చేసేందుకు నిధులు కేటాయించి పనులు చేపడతామని ప్రకటించిన నేపథ్యంలో ఈ పనులకు టెండర్లు వేయడం జరిగింది.

# నాయీబ్రాహ్మన సేవాసంఘం ప్రధాన కార్యదర్శిగా పైడిరాజు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శిగా నరవ పైడిరాజు ఎంపికయ్యారు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మహాజన సభలో భాగముగా ఆయన ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అలాగే సంఘ అధ్యక్షుడిగా కడప జిల్లాకు చెందిన ఎస్. యానాదయ్య ఎంపికయ్యారు. రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా విశఖకు చెందిన వేపడపు నూకరాజు ఎంపికయ్యారు. సంఘ సమస్యల్ని ఎప్పటికప్పుడు నివృతంచేసుకుని వాటిని పరిరక్షించేందుకు చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఎంపికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరవ పైడిరాజు పేర్కొన్నారు. ఈ ఎకార్యక్రమంలో సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ద్రితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



అమలాపురం: అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి బొంతువారిపేటలోని క్రీ.శే. బొంతు వెంకట సుబ్బారావు స్వగృహంలో ఆయన కుమారుడు ఐ టెక్నీషియన్ బొంతు ప్రకాష్ ఆధ్వర్యంలో ద్రితి ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బీర రవికుమార్ ఆర్థిక సహాయంతో 20మంది వృద్ధులకు, వితంతువులకు ఒక్కొక్కరికి రూ.200లు చొప్పున ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా రవికుమార్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బ్రదర్ సిఖిలే ధన్‌రాజ్ హాజరయ్యారు. స్థానిక జిడిఎం చర్చి సంఘ పెద్దలు నాగబత్తుల రాజు, ఊటాల అర్జునరావు, బొంతు ప్రసాద్, ఊటాల చిరంజీవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన సంఘాల ఏర్పాట్లకు దరఖాస్తులు

పెద్దాపురంః పెద్దాపురం పట్టణంలోని వివిధ వార్డుల నుంచి యువజన సంఘాల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ శేషాద్రి తెలిపారు ఒక్కొక్క సంఘంలో 10 మందికి తగ్గకుండా యువకులు సంఘాలుగా ఏర్పడాలని, వీరి వయస్సు 18 నుండి 29 ఏళ్ల వరకు ఉండాలని అన్నారు. సంఘం ఏర్పడడానికి వారి ఆధార్, రేషన్ కార్డులతో మునిసిపల్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. సంఘంగా ఏర్పడిన వారికి కాకినాడ సెట్రాజ్ ఆధ్వర్యంలో సభ్యులకు నైపుణ్యంపై శిక్షణ ఇవ్వడమే కాకుండా, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌లపై కూడా ఉచిత శిక్షణ ఇస్తారని, ఆసక్తిగత యువత దరఖాస్తులు చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# తెదేపాతోనే రాష్ట్ర అభివృద్ధి :చినరాజప్ప

పెద్దాపురంః తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప అన్నారు. మండలంలో కట్టమూరు గ్రామంలో జరిగిన ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పాలనలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ప్రధాన సమస్యలైన, మురుగునీరు పారిశుద్ధ్యం పనులు అధ్వాన్నంగా ఉండడం పట్ల తగిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. వినాయకుడి గుడికి రూ. 3 లక్షలు త్వరలో మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుడాల రమేష్. జెడ్‌పిటిసి శివనాగరాజు, ఎలిశెట్టి నాని, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు అడపా గంగాధర్, గుత్తుల సూర్యావతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుష్ఠువ్యాధి నిర్మూలన దినోత్సవం




యానాం : కుష్ఠువ్యాది నిర్మూలన దినోత్సవాన్ని యానాంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో కుష్ఠువ్యాధి నిర్మూలన దినోత్సవ ర్యాలీని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు జెండాఊపి ప్రారంభించారు. వివిధ పాఠశాలలకు చెందని విద్యార్థులు కుష్ఠువ్యాధి నిర్మూలనపై ప్రజలో అవగాహన కల్గించేలా పాకార్డులు చేబూని భారీఎత్తున నినాదాలుచేస్తూ కరపత్రాలు పంపిణీచేశారు. ఈ ర్యాలీలో ఆసుపత్రి డిడి ఎంవివిఎస్ ప్రసాద్, ఎడి కాశీ సత్యనారాయణ, ప్రముఖ వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై మంత్రి మల్లాడి బిజీబిజీ


యానాం : పుదుచ్చేరి నుండి యానాం విచ్చేసిన పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ప్రజాసమస్యల పరిష్కారానికి క్యాంపు కార్యాలయంలో బిజీబిజీగా గడిపారు. బుధవారం ఉదయం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా సమస్యలపై, ప్రజలతోనూ, అధికారులతోను ముఖాముఖిగా మాట్లాడి పరిష్కారం చేపట్టారు. సాయంత్రం 4 గంటలనుండి రాంత్రి 9 వరకు ప్రజలతో మాట్లాడారు. ఫిబ్రవరి 3 వరకు ప్రజలతో క్యాంపుకార్యాలయంలో మాట్లాడనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజ, వివిధ శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాఘ పౌర్ణమి స్నానాలకు పోటెత్తిన జన సముద్రము

అన్నవరం : తూ.గో.జిల్లా తొండంగి మండలం దానవాయిపేటలో మాఘ శుద్ధ పౌర్ణమిని పురష్కరించుకొని తొండంగి మండలం మరియు శంఖవరం మండలం ప్రజలు బుధవారం తెల్లవారు ఝూము నుండి సముద్రములో స్నానములు చేసారు.సముద్రము మొత్తం జన సముద్రముగా మారింది. అయితే మాఘ పౌర్ణమి రోజున మాఘమాసంలో ప్రతినిత్యం స్నాన మాచరించలేని వారు ఈ ఒక్క రోజు మాఘ స్నానం ఆచరిస్తే శుభం కలుగుతుంది. దైవ శక్తి సంపూర్ణంగా విలసిల్లే దివ్యమైన రోజున చేసే జపాలు, పూజలు, దానాలు, హోమాలు అక్షయ ఫలితాన్నిస్తాయి.

ఈ రోజున చేసే సముద్ర స్నానం చెప్పలేనంత పుణ్యాన్ని కలిగిస్తుంది. ఈ రోజు చెప్పులు, గొడుగు, వస్త్రాలు దానమిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయి. అమ్మవారికి కుంకు మార్చన చేస్తే సౌభాగ్య ప్రాప్తి కలుగుతుంది.

# కార్మికులకు తొట్టి రిక్షాలు, తోపుడుబళ్ళు పంపిణి



యానాం : కోపరేటివ్ స్టోర్స్ ద్వారా రిక్షా కార్మికులకు తోపుడుబళ్ళు కార్మికులకు రూ. 2,50,000 విలువచేసే తొట్టి రిక్షాలు, తోపుడు బళ్ళును పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు పంపిణీచేశారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ అతిథిగృహం, మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద కోపరేటివ్ శాఖ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి పంపిణీచేశారు. కార్మికుల సంక్షేమానికి పుదుచ్చేరి ప్రభుత్వం 2,50, 000 నిధులు కేటాయించిందన్నారు. ఆర్థిక స్థోమతలేని కార్మికులకు పురోభివృద్ధికి వీటిని పంపిణీచేయడం జరిగిందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, కోపరేటివ్ అధికారి లంకా విద్యాసాగర్, ఎండి కె.శంకరం, శ్రీ లక్ష్మీశ్రీనివాస తోపుడుబళ్ళు వర్తకసంఘం అధ్యక్షులు రాయవరపు శ్రీనివాసరావు, టి. సతీష్, అంబేద్కర్ రిక్షా సంక్షేమసంఘం అధ్యక్షులు వీర్రాజు వందాలదిమంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తాహశీల్దార్ జోసఫ్‌కు సన్మానం

తాళ్లరేవు : ఉత్తమసేవా పురస్కారం అందుకున్న తాళ్లరేవు తాహశీల్దారు లోదా జోసఫ్‌ను వైఎస్ఆర్ సిపి నాయకులు పి మల్లవరం సర్పంచి కుడుపూడి శివంనారాయణ, ఎంపిటిసి దూళిపూడి నాగేంద్రబాబులు ఘనంగా సత్కరించారు. స్థానిక తాహసీల్దారు కర్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహశీల్దారును దుశ్శాలవతో సత్కరించి, మెమోంటాను అందచేశారు. ఇటీవల కాకినాడలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్ర చేతులమీదుగా అవార్డు అందుకున్న విషయం ప్రజలకు విధితమే

## నేటి నుండి 4వ తేదీ వరకు

# గుండె, ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స నిపుణుల సదస్సు



విశాఖపట్నం : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ కార్డియోథెరసిక్ సర్జన్స్, యూరోపియన్ అసోసియేషన్ ఆఫ్ కార్డియోథెరసిక్ సర్జన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు బీచ్ రోడ్ నోవాటేల్ హెూటల్‌లో నిరంతర వైద్య విద్య కార్యక్రమాల్లో భాగంగా సదస్సును నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వహణ చైర్మన్ డాక్టర్ పి.వి.సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఉదయం హెూటల్ దసపల్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గెండె, ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స నిపుణులు 1500 మంది ఈ సదస్సుకు హాజరవుతున్నట్లు చెప్పారు. ఇతర దేశాల నుండి వచ్చిన 41 మంది ప్రదినిధులు వైద్య రంగంలో వస్తున్న మార్పులు, నూతన ఒరవడులను, వినూత్న ప్రయోగాలను, పరిశోధనల వివరాలపై ప్రసంగించనున్నారని వెల్లడించారు. వీరు యూఎస్ఎ, ఆస్ట్రేలియా, యూరోప్, న్యూజిలాండ్‌తో పాటు పలు ఆసియన్ దేశాల నుంచి వస్తున్నట్లు తెలిపారు. ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విశాఖకు మరింత గుర్తింపు తీసుకువస్తుందని చెప్పారు. రాష్ట్రంలో మొదటి సారిగా ఈ సదస్సు జరగడం గర్వకారణం అన్నారు. వైద్యరంగంలో వస్తున్న మార్పులను ఒకరికొకరు అందిపుచ్చుకునేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో కేర్ హాస్పిటల్ గుండె నిపుణుల డాక్టర్ కారుణాకర్‌పాడి, డాక్టర్ రాజన్ సీతారతన్, డాక్టర్ రాబర్ట్ అండర్సన్ (ఇంగ్లాండ్) తదితరులు పాల్గొన్నారు.

# 2నుంచి ఉత్తరాంధ్ర జిల్లాల పుట్‌బాల్ పోటీలు

సత్యనారాయణ మోమోరియల్ టోర్నీకి సర్వం సన్నద్ధం




విశాఖపట్నం : బి. సత్యనారాయణ మెమోరియల్ పుట్‌బాల్ టోర్నమెంట్‌ను ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు డాల్ఫిన్ పుట్‌బాల్ క్లబ్ అధ్యక్షులు మారుతి శ్రీధర్ తెలిపారు. బుధవారం డాబాగార్డెన్స్ వి.జె.ఎఫ్. క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ ఈ టోర్నమెంటులో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన 19 జట్లు పాల్గొంటున్నా యన్నారు. మూడురోజుల పాటు అత్యంత ఉత్సాహభరిత వాతావర ణంలో సాగే ఈ టోర్నమెంటు ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో నిర్వహిస్తున్నామన్నారు. ఇది ఆహ్వాన టోర్నమెంటుగా ఆయన తెలిపారు. టోర్నీ ఆర్గనైజింగ్ కమిటి ఛైర్మన్, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సత్యనారాయణ మోమోరియల్ టోర్నీ విజయవంతానికి ప్రతిఒక్కరూ సహకారం అందించాలని కోరారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి 19 జట్లు పోటీ పోటిగా తలపడనున్న ఈ మ్యాచ్‌లను వీక్షించే అవకాశం అందరికీ కల్పిస్తున్నామన్నారు. టోర్నీ చీఫ్ ఆర్గనైజర్, వి.జె.ఎఫ్. కార్యదర్శి ఎస్. దుర్గారావు మాట్లాడుతూ సత్య నారాయణ మృతిచెందిన విషయం చాలామందికి తెలియలేదని, అయితే ఆయన స్నేహితులు, ఇతర మిత్రులు కలిసి ఈ టోర్నీ ఏర్పాటుచేస్తున్నామని, ఇదే సమయంలో వారి కుటుంబానికి సాయం అందించాలని కోరుకున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో కూడా ప్రతిఏటా ఈ టోర్నీ నిర్వహణకు కృషిచేస్తామన్నారు. ఈ సమావేశంలో డాల్ఫిన్ పుట్‌బాల్ క్లబ్ కార్యదర్శి డి. రవికాంత్, ఆర్గనైజర్ ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా, టోర్నీ సహాయ ఆర్గనైజర్ టి. నానాజీ సత్యనారాయణ సేవలను గుర్తుచేస్తూ వందన సమర్పణ కార్యక్రమం నిర్వహించారు.

# బిసి అధ్యయన కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం



అమలాపురం: బిసి అధ్యయన కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం స్థానిక సూర్యనగర్‌లోని శ్రీసత్యసాయి వాసర్ల గార్డెన్స్‌లో మట్టపర్తి మురళీకృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బిసి అధ్యయన కమిటీ సభ్యులు ఈ సమావేశంలో జంగా కృష్ణమూర్తి, ధర్మాన ప్రసాదరావు, కొలుసు పార్థశారథి, మోపిదేవి వెంకటరమణ, పిల్లి సుభాష్‌చంద్రబోస్, నర్సే గౌడ్, గుమ్మనూరి జయరాం, కొత్తమూడి సురేష్‌బాబు, సిహెచ్ వేణుగోపాలరావు, జోగి రమేష్, మేకా శేషుబాబు, కె చంద్రమౌళి, మారక్కగారి క్రిష్టప్ప, చిల్లపల్లి మోహనరావు, చిమటా సాంబులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో హాజరయ్యారు. అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా యం.శంకర్‌నారాయణ, రాగె పరశురాం, బోయ తిప్పేస్వామి, కోలా గురువులు, అవ్వారు ముసలయ్య, దేవళ్ళ రేవతి, సుగుమంచిపల్లె రంగన్న, తొండమల్ల పుల్లయ్య, బొమ్మి శ్రీనివాసరావు, వల్లెపు వరప్రసాదు, గొల్లపల్లి లలిత్‌కుమార్, రసూల్ సాహెబ్, అనంతరాజులు, మేడపూడ పురుషోత్తం, వినుకొండ సుబ్బారావు, పక్కి వెంకటసత్యదివాకర్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ కుల సంఘాల నాయకులు తమ సమస్యలను అధ్యయన కమిటీ సభ్యులకు వివరించారు. తమ సమస్యలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్ రెడ్డికి తెలియజేసి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. బిసిల ఓట్లతో గెలిచిన ప్రభుత్వాలు తమను మరచిపోతున్నాయన్నారు. అలాగే ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ తమకు రాజకీయాలలో తమకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన వేణుగోపాల్, వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు కుడుపూడి చిట్టబ్బాయి, మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పినిపే విశ్వరూప్, పితాని బాలకృష్ణ, ముషిణి రామకృష్ణారావు, కందుల దుర్గేష్, కురసాల కన్నబాబు, సంసాని నాని, కుడుపూడి వెంకటేశ్వర(బాబు), వాసంశెట్టి సత్యం, చెల్లుబోయిన శ్రీనివాసరావు, బొంతు గోవింద శెట్టి, కొండేటి చిట్టిబాబు, మిండగుదిటి మోహన్, పిల్లి వెంకటలక్ష్మిలతోపాటు అధిక సంఖ్యలో బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నిర్మానుష్యముగా రత్నగిరి కొండ

*అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి రత్నగిరి కొండ బుధవారం సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 9-30 నిమిషాలకు అన్ని సేవలు, వ్రతాలు, నిత్యకల్యాణం ముగించి ఆలయాన్ని మూసివేసిన సందర్భంగా సత్యదేవుని ఆలయం భక్తులు లేక ఆలయ పరిసర ప్రాంతాలన్ని నిర్మానుష్యముగా మారాయి.మరలా నేడు ఉదయం 7గం.లకు ఆలయ సంప్రోక్షణ, సుప్రభాత సేవ అనంతరం యధావిధిగా వ్రతాలు,పూజలు,కల్యాణములు, సర్వదర్శనములు జరుతాయని ఆలయ అధికారులు తెలిపారు.*

# చిత్రభాను

## అదే సిల్లీ కాలేజ్ గర్ల్‌ని : రకుల్



ఇండస్ట్రీకి వచ్చిన కొద్ది రోజుల్లోనే దాదాపు స్టార్ హీరోలందరి సరసన నటించేసింది రకుల్ ప్రీత్ సింగ్. నేర్చుకోవడమనేది సబ్ కాన్షియస్ ప్రాసెస్ అని రకుల్ పేర్కొంది. తాజాగా రకుల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తనకు సంబంధించిన కొన్ని విషయాలను వెల్లడించింది.

ఒకసారి ఫ్లాష్ బ్యాక్‌లోకి వెళ్తే కొన్ని సంవత్సరాల క్రితం నేనొక డిఫరెంట్ పర్సన్‌లా అనిపిస్తోంది. మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్‌తో పనిచేయడం వల్ల నేను చాలా నేర్చుకున్నాను. సెట్స్‌లో ఎలా ప్రవర్తించాలి, డైలాగ్ డెలివరీ లాంటివన్నీ తెలుసుకున్నాను.

నట జీవితం నన్ను ఏమాత్రం మార్చలేదు. నేను అదే అమ్మాయిని. నేను అదే సిల్లీ కాలేజ్ గర్ల్‌లా ఉండాలనుకుంటున్నానను. నేనొక నటిని అనే అహం నా తలకెక్కలేదు. అసలు నేను దాని గురించి కూడా ఆలోచించాలనుకోవడం లేదు. అని తెలిపింది రకుల్.

## భయ పెడుతున్న సీనియర్ నటుడు




'పాంబన్' సినిమాలో శరత్ కుమార్

తెలుగులో సహాయ పాత్రల్లో ఆకట్టుకుంటున్న సీనియర్ నటుడు శరత్‌కుమార్ కోలీవుడ్ లో లీడ్ రోల్స్‌లో నటిస్తూ అలరిస్తున్నాడు. తమిళ రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్న ఈ సీనియర్ స్టార్ వెండితెరపై ఆసక్తికర పాత్రలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. తన కెరీర్ లోనే తొలి సారిగా అత్యంత భారీ బడ్జెట్ చిత్రంలో నటించబోతున్నారు శరత్ కుమార్. గ్రాఫిక్స్ ప్రధానంగా తెరకెక్కనున్న ఈ ఫాంటసీ మూవీ పాంబన్ అనే టైటిల్ తో రూపొందుతోంది.

ఈ సినిమా రోజు బుధవారం చెన్నై లో ప్రారంభమయ్యింది. సినిమా ఓపెనింగ్ సమయంలోనే ఫస్ట్‌లుక్ పోస్టర్స్‌ను రిలీజ్ చేశారు చిత్రయూనిట్. శరత్ కుమార్ స్నేక్ మ్యాన్‌గా నటిస్తున్న ఈ సినిమా పోస్టర్స్ కోలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారాయి. త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి ఈ ఏడాది చివర్లో సినిమాను రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. వెంకటేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు శ్రీకాంత్ దేవా సంగీత మందిస్తున్నారు. పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు.

## ఆరేళ్ల ప్రయాణానికి ఫలితం దక్కింది




మంచి నిర్మాణ సంస్థ, ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక నిపుణులతో కూడిన బృందం సహకారం లభించడం వల్లే మహిళా ప్రధాన ఇతివృత్తాల్లో నటించగలుగుతున్నాను. అలాంటి మంచి టీమ్ నాకు ఈ సినిమాతో దొరికింది అని చెప్పింది అనుష్క. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం భాగమతి. అశోక్ దర్శకత్వం వహించారు. యు.వి క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ నిర్మించారు. ఇటీవలే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది. మంగళవారం హైదరాబాద్‌లో ఈ చిత్ర థ్యాంక్స్‌మీట్ జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూసోమవారం ఒక్కరోజేఈ సినిమా కోటి ఎనభై లక్షల షేర్‌ను సాధించింది. ఆ రోజు వసూళ్లు బాగుంటే సినిమా సూపర్‌హిట్టే. ఈ వారంతంలో మరో మూడు, నాలుగు కోట్లు వస్తాయనే నమ్మకముంది.

## గోల్డెన్ టెంపుల్‌లో నయనతార



నాయనతార అంటే ప్రేక్షకుల్లో ఫుల్ క్రేజ్. ఇటీవల నయన్ షుటింగ్‌కి కొంత విరామం ఇచ్చినట్టుంది. వెంటనే అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్‌ని సందర్శించింది. అక్కడ తీసుకున్న పిక్స్‌ని నయన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఇప్పుడు ఆ పిక్స్ సౌత్ ఇండియన్ సినీ ఇండస్ట్రీలో వైరల్ అవుతున్నాయి. బ్లాక్ అనార్కలి సూట్ ధరించి తలను కూడా బ్లాక్ కలర్ మ్యాచింగ్ దుపట్టాతో కవర్ చేసి అందానికే అందంలా కనిపిస్తోంది. ఈ పిక్‌కు కామెంట్స్ వెల్లువలా వస్తున్నాయి.


## ఖాళీగా వుంటే బోర్ కొడుతుంది!



కన్నడంలో కిరిక్‌పార్టీ చిత్రంతో దక్షిణాది ప్రేక్షకుల దృష్టిని ఆకట్టుకుంది బెంగళూరు సుందరి రష్మిక మందన. ప్రస్తుతం ఆమె వరుస సినిమాలతో బిజీగా వుంది. నాగశౌర్య సరసన రష్మిక కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం ఛలో. వెంకీ కుడుముల దర్శకుడు. ఫిబ్రవరి 2న ప్రేక్షకులముందుకురానుంది. ఈ సందర్భంగా రష్మిక మందన మంగళవారం పాత్రికేయులతో ముచ్చటిస్తూ నా స్వస్థలం కర్ణాటక రాష్ట్రంలోని కూర్గ్. పదో తరగతి వరకు అక్కడే చదివాను. ఆ తర్వాత బెంగళూరులో డిగ్రీ పూర్తిచేశాను. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుంటున్న సమయంలోనే కిరిక్ పార్టీ చిత్రంలో అవకాశం లభించింది.

ఆ సినిమా మంచి విజయం సాధించడంతో తొలి చిత్రమే నాకు మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ఛలో నా రెండో సినిమా. కథ వినగానే సినిమాకు ఒప్పుకున్నాను. ఈ సినిమా యూనిట్‌తో పనిచేయడం ఓ విహార యాత్రలా అనిపించింది. ఇందులో నేను సంప్రదాయక కుటుంబం నుంచి వచ్చిన కాలేజీ అమ్మాయిగా కనిపిస్తాను. కథానుగుణంగా నా పాత్ర చాలా నేచురల్‌గా వుంటుంది. ప్రేమలోని అందమైన భావనలకు అద్దంపట్టేలా కథ సాగుతుంది.

## భారతీయుడు-2 ఎప్పుడు?



కమల్‌హాసన్ - శంకర్ కలయికలో రూపొందిన భారతీయుడు ఎన్ని సంచలనాలు సృష్టించిందో తెలియంది కాదు. అయితే భారతీయుడు తరవాత వీరిద్దరూ కలసి పనిచేయలేదు. ఇప్పుడు అందుకు రంగం సిద్ధమైంది. భారతీయుడుకి కొనసాగింపుగా భారతీయుడు 2 తీస్తామని ఆ మధ్య ప్రకటించారు. దిల్‌రాజు నిర్మాతగా వ్యవహరిస్తారని చెప్పుకున్నారు. అయితే దిల్‌రాజు ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకోవడంతో ఈ సీక్వెల్‌కి స్పీడ్ బ్రేకర్ పడింది. దాంతో భారతీయుడు 2 ఉంటుందా? లేదా? అనే చర్చలు మొదలయ్యాయి. కమల్ రాజకీయాలతో బిజీ అవ్వడంతో.. ఈ సినిమాపై అనుమానాలు వ్యక్తం చేశారు.

అయితే.. శంకర్ మాత్రం సీక్వెల్ ఖాయం అనే సంకేతాలు పంపేశారు. దిల్‌రాజు తప్పుకున్న తరవాత లైకా ప్రొడక్షన్స్ సంస్థ ఈ చిత్రాన్ని చేజిక్కించుకుంది. ఏప్రిల్‌లో షటింగ్ మొదలెడతారు. భారతీయుడుకి రెహమాన్ సంగీతం అందించారు.



# ఉత్పత్తి రంగాన్ని మేక్ ఇన్ ఇండియా బలోపేతం చేస్తుంది



విశాఖపట్నం : వస్తు ఉత్పత్తి రంగాన్ని మేక్ ఇన్ ఇండియా బలోపేతం చేస్తుందని పార్లమెంట్ సభ్యులు కె.హరి బాబు అన్నారు. బుధవారం ఉదయం ఏయూ వాణిజ్య నిర్వహణ విభాగంలో ఆచార్య డి.లలితారాణి పదవీ విరమణను పురస్కరించుకుని నిర్వహించిన 'మేక్ ఇన్ ఇండయా-గ్రోత్ ఆపర్చునుటీస్' ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మేక్ ఇన్ ఇండియా కేవలం యాప్‌ల తయారీకి పరిమితం కారాదన్నారు. యువత ఉపాధికోసం ఎదురుచూడకుండా ఉపాధిని సృష్టించే దిశగా ఎదగడం ప్రధానమన్నారు. సమాజ అవసరాలు యువతకు అవకాశాలుగా నిలుస్తాయన్నారు. ప్రతీ ఆలోచన వాణిజ్య అవకాశంగా మారుతుందన్నారు.

ఏపిచాంబర్ ఆఫ్ కామర్స్ అద్యక్షుడు జి.సాంబశివరావు మాట్లాడుతూ సమస్య వ్యక్తికి ఒక అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. నాలుగు మెగా ఫుడ్ పార్క్‌లు రానున్నాయన్నారు. ఫుడ్ ప్రోసెసింగ్ పరిశ్రమలో పెట్టుబడులకు అధికశాతం మంది ఆసక్తి చూపుతున్నారన్నారు. సాంకేతికతను రైతులకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తగా ఎదిగితే దేశ ఆర్థిక ప్రగతిలో భాగస్వామి కాగలరన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలు పరస్పరం సహకారం అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాలన్నారు.

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. వర్సిటీలో టెక్నో ఎంటర్ ప్యూనర్ ప్రమోషన్ సెల్, సెంటర్ ఫర్ ఓపెన్ ఇన్నో వేషన్ ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు.

సదస్సు సంచాలకులు ఆచార్య డి.లలితా రాణి మాట్లాడుతూ మేక్ ఇన్ ఇండియా నిరంతర ప్రక్రియగా సాగాల్సిన అవసరం ఉందన్నారు.

ఆలోచనలే నేడు పెట్టుబడులుగా నిలుస్తున్నాయన్నారు. విభాగాధిపతి ఆచార్య జి.సత్యనారాయణ కార్యక్రమానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. పదవీ విరమణ చేస్తున్న ఆచార్య లలిత రాణిని అభినందించారు.


## చంద్రగ్రహణం సందర్భంగా అమ్మవారి ఆలయం మూసివేత

విశాఖపట్నం: బుధవారం చంద్రగ్రహణం సందర్భంగా నగరంలో గల శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయం ఉదయం 8 గంటలకు అమ్మవారికి నివేదన సమర్పించిన అనంతరం ఆలయ తలుపులను మూసివేశారు.

గురువారం ఉదయం ప్రాతః కాలంలో సంప్రోక్షణ నిర్వహించి అనంతరం అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి భక్తులకు యదావిధిగా అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.జె. మాధవి పేర్కొన్నారు.
ఎస్.జె. మాధవి పేర్కొన్నారు.







చంద్రగ్రహణం సందర్భంగా విశాఖ నగరంలో మూతపడిన పెదవాల్తేరులోగల శ్రీ కరకచెట్టు పోలమాంబ గుడి, వాల్తేరు అప్‌లాండ్‌లో గల శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయం

## విశ్వవిద్యాలయాలకు మేధో హక్కుల విధానం అవసరం

సాగర్ నగర్ : శాస్త్ర, సాంకేతిక అంశాలకు సంబంధించిన పరిశోధనా ప్రాజెక్టులు, పిహెచ్‌డి రూపంలో జరిగే పరిశోధనల ఫలితాలను పరిశ్రమలకు బదలాయించి ఆర్థిక ప్రయోజనం పొందడానికి విశ్వవిదాలయాలు మేధోహక్కుల విధానాన్ని (ఐపిఆర్ పాలసీ) రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని నేషనల్ రీసెర్చ్ డవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఎన్ఆర్‌డిసి) మేధోహక్కుల విభాగం అధిపతి బిజయ కుమార్ సాహ అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి), భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) సంయుక్తంగా బుధవారం నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. విశ్వవిద్యాలయాలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే పరిశోధనా ఫలితాలపై మేధోహక్కులను పొందటం, పారిశ్రామిక ప్రయోజనాలకు ఉపయోగించడం చేయాలన్నారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్. ప్రసాదరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా డిజిటలైజేషన్ పెరుగుతున్న నేపథ్యంలో పరిశోధనా ఫలితాలపై మేధా హక్కులు పొందటం అత్యంత ఆవశ్యకమన్నారు. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ డవలప్‌మెంట్ అండ్ ప్రమోషన్ సెంటర్ (ఎసిటిడిసి) అధిపతి సుభజిత్ సాహ మాట్లాడుతూ దేశంలో కేవలం 25 శాతం మంది పరిశోధకులు మాత్రమే పేటెంట్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని, బయోడేటాలో రాసుకోవడానికి కుకుండా పరిశోధనా ఫలితాల ద్వారా ఆర్థిక వనరులు సమకూర్చుకోవడానికి పరిశోధకులు పేటెంట్ హక్కులకోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.




### పాఠశాలలే విద్యార్థులకు దేవాలయాలు

## దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉంది

**ఎంతోమంది మేధావులు తెలుగుమీడియం నుంచి వచ్చినవారే**

**ఎమ్మెల్సీ ఎంవివిఎస్ మూర్తి**



మాధవధార : పాఠశాలలే విద్యార్థులకు దేవాలయాలని విశాఖ ఎమ్మెల్సీ ఎంవివిఎస్ మూర్తి పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ మహానగరంలో 1966 మాధవధార ప్రభుత్వ పాఠశాల ప్రారంభమై నేటికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి అయిన సనపల బంగారు రాజు ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎంవివిఎస్ మూర్తి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని సూచించారు. సమాజానికి, దేశానికి ఉపయోగపడే తల్లిదండ్రులే బాధ్యత తిసుకోని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. అదే విదంగా విద్యార్థులు తెలుగుపై ఎక్కువ మక్కువ పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థుల తల్లింతండ్రులు ఈ విషయమై అవగాహన పెంచుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ప్రపంచ చరిత్రలో ఎంతో మంది మేథావులు ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం చదువుకున్న వారేనన్నారు. మహెూన్నత వ్యక్తులైన అబ్దుల్ కలాం. సర్వేపల్లి రాధాకృష్ణన్ తదితరులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారే. ఇక్కడ అనేక సదుపాయాలు ఉన్నాయని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు క్రిడలు ఎంతో అవసరమని, తాము క్రీడా సామగ్రిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

అదేవిదంగా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాధవధార పూర్వ విద్యార్థులు స్వర్ణోత్సవ కమిటి ఛైర్మన్ సనపల బంగారురాజును అభినందించారు. ఆంధ్రా యూనివర్సిటి వైఎస్ చాన్సలర్ ప్రోఫిసర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ పాఠశాల పుట్టి 50 యేళ్లు పూర్తి చేసుకోవడం అటువంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయంమని అన్నారు. ప్రైవేటు స్కూల్స్‌లో పోటితత్వం పెరిగి విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ఒత్తిడికి దురంగా ఉంటుందని అన్నారు. అంగ్ల విద్యాపై ఒత్తిడి పెంచరాదని అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. అదేవిధంగా స్వర్ణోత్సవాలు ఘనంగా నిర్వహించడం ఎంతో అనందంగా ఉందని గవర్నర్ నరసింహన్ పింపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్‌సి పివిఎన్. మాధవ్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు బ్రహ్మజీ, పూర్వ విద్యార్థులు సనపల పాండురంగారావు, సనపల వరప్రసాద్, కర్రి రాజేష్‌బాబు, గొండు అచ్చుతరావు, చౌదరి కల్యాణ్, ఎం.ఎం. మురళీ కృష్ణ, రిటైర్డ్ మాస్టర్ పొన్నాడ అప్పారావు, చౌదరి అప్పారావు, గుండు అప్పలరాజు, గొండు అచ్యుతరావు, పైడి పుణ్యవతి, సనపల రత్నకుమారి, చిన్నపాప, సుమతి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com